ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు జిల్లా వార్తలు
5
సోమవారం 22 సెప్టెంబరు 2025






దుగ్గిరాల : ప్రత్యేక అలంకరణలో కంఠంరాజుకొండూరు శ్రీమహంకాళీ అమ్మవారు

ఆలయాలకు ఉత్సవ శోభ

● దసరా నవరాత్రుళ్లకు విస్తృత ఏర్పాట్లు

గుంటూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఆలయాలు దసరా ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానుండగా, అందుకు ఆలయాల్లో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. విద్యుత్ దీపాలతో ఆలయాలను ముస్తాబు చేశారు. ఆలయాల వద్ద అమ్మవారి భారీ విద్యుత్ కటౌట్లు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. విద్యుత్ దీపాలతో ప్రత్యేక పందిళ్లను కూడా ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించను న్నారు. అమ్మవారి ప్రత్యేక అలంకారాలను నిత్యం భక్తులు దర్శించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మంగళగిరి, తెనాలి, కంఠంరాజు కొండూరు, గుంటూరులోని ప్రధాన ఆలయాల్లో అమ్మవారు 11 రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా నవరాత్రులు నిర్వహించేందుకు నిర్వాహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. ఏటుకూరు రోడ్డులోని శ్రీకన్య కాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రులకు ఏర్పా ట్లు పూర్తి చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ప్రత్యేక క్యూలను సిద్ధం చేశారు. గంటలమ్మ చెట్టు వీధిలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. చుట్టుగుంట వద్ద పోలేరమ్మతల్లి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు.

సూర్యఘర్ జాప్యం



ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్స్

విద్యుత్ బిల్లుల భారం నుంచి ఉపశమనం కలుగుతున్నా.. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నా.. సూర్యఘర్ పథకంపై వినియోగదారుల్లో ఆసక్తి కానరావడంలేదు. సూర్యఘర్ పథకాన్ని విస్తృతంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తున్నాయి. అయితే వినియోగదారులకు అవగాహన కల్పించి, సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెంచాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సూర్యఘర్ పథకం గురించి ప్రత్యేకంగా తెలుసుకుని, దరఖాస్తు చేసుకున్న వినియోగదారులను సైతం నిరుత్సాహ పరిచేలా అధికారుల తీరు ఉందన్న ఆరోపణలు వస్తున్నాయి. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఇప్పటికే వచ్చిన దరఖాస్తుల పరిశీలన.. ఆమోదం.. సోలార్ యూనిట్ల ఏర్పాటులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుంది. దీంతో మిగిలిన వారు కూడా సూర్యఘర్ పథకం ఏర్పాటుకు ముందుకు రావడంలేదు. మొత్తంమీద అధికారుల తీరు సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించేలా ఉండకపోగా, ఆసక్తితో ముందుకు వచ్చే వారిని సైతం నిరుత్సాహపరిచేలా ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● పథకంపై అధికారుల నిర్లక్ష్యం ● ఆసక్తి చూపని వినియోగదారులు ● రాయితీ ఇస్తున్నా ప్రజల్లో కానరాని స్పందన ● 1,16,174 దరఖాస్తులకు 5,909 యూనిట్ల ఏర్పాటు

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

విద్యుత్ తయారీలో వాడే బొగ్గు వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని అదుపు చేయవచ్చని.. వినియోగదారులకు బిల్లుల భారం తగ్గేలా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సూర్యఘర్ యోజనను అమలు చేస్తున్నాయి. ఈ పథకం కింద సోలార్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం పెద్దఎత్తున రాయితీ ప్రకటించింది. ఈ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. సూర్యఘర్ పథకంతో విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించుకోవచ్చని ప్రచారం చేస్తోంది. సూర్యఘర్ యోజన లక్ష్యాలు ఘనంగా ఉన్నా అమలు శూన్యంగా ఉంది. సోలార్ యూనిట్లను ఇళ్లపై ఏర్పాటు చేసుకునే దిశగా వినియోగదారులను చైతన్య పరచడానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయి. విద్యుత్ సిబ్బంది వినియోగదారులను కలిసి మొబైల్‌లో పేరు నమోదు చేసి ఓటీపీ ఎంటర్ చేసి చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఈ నేపథ్యంలో సూర్యఘర్‌పై ప్రజల నుంచి (మిగతా 6లో)

● పల్నాడు జిల్లాలో సూర్యఘర్‌కు 83,612 దరఖాస్తులు రాగా 83,518 దరఖాస్తులను విద్యుత్ శాఖ ఆమోదించింది. వీటి సామర్థ్యం 2,06,048 కిలోవాట్లుగా అంచనా వేసింది. 13,855 యూనిట్ల ఏర్పాటుకు ఏజన్సీలకు అనుమతి ఇవ్వగా ఇప్పటి వరకు 915 మాత్రమే ఏర్పాటు చేశారు.

● బాపట్ల జిల్లాలో 20,651 దరఖాస్తులకు 20,612 ఆమోదించారు. వీటి సామర్థ్యం 60,371 కిలోవాట్లుగా అంచనా వేశారు. ఏజన్సీలకు 6,719 యూనిట్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వగా ఇప్పటివరకు 2,248 మాత్రమే ఏర్పాటు చేశారు.

● గుంటూరు జిల్లాలో 12,044 దరఖాస్తులను ఆమోదించగా వీటి సామర్థ్యం 37,113 కిలోవాట్లుగా నిర్ధారించారు. యూనిట్ల అమర్చేందుకు 5,519 అనుమతి ఇవ్వగా ఇప్పటికి 2,786 మాత్రమే ఏర్పాటు చేశారు.

సూర్యఘర్‌తో లబ్ధి..

ఉదాహరణకు వినియోగదారుడు 120 యూనిట్ల విద్యుత్ వాడితే సుమారు రూ.1,000 బిల్లు వస్తుంది. అదే సూర్యఘర్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే రూ.338 మాత్రమే బిల్లు వస్తుంది. ఈ ప్రకారం ఏడాదికి రూ.8 వేలు వరకు ఆదా అవుతుంది.వంద చదరపు అడుగుల స్థలంలో 120 యూనిట్లు ఉత్పత్తి చేసే కిలోవాట్ సామర్థ్యం ఉన్న సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు రూ.60 వేలు ఖర్చయితే 50 శాతాన్ని ప్రభుత్వం రాయితీగా ఇస్తోంది. మిగిలిన మొత్తం బ్యాంకుల నుంచి రుణంగా పొందొచ్చు. వినియోగం పోను మిగులు విద్యుత్ ద్వారా ఆదాయం పొందే అవకాశం కూడా వినియోగదారుడికి ప్రభుత్వం కల్పించింది.

రేషన్‌కూ.. ఏటీఎంలు

● పౌరసరఫరాల శాఖ కసరత్తు ● వేలిముద్ర ప్రామాణీకరణతో పంపిణీ

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రేషన్ సరుకుల పంపిణీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు పౌరసరఫరాల శాఖ కసరత్తు చేస్తున్నది. దేశంలోనే ప్రప్రథమంగా ఒడిస్సా రాష్ట్రంలో ప్రారంభించిన రేషన్ ఏటీఎం యంత్రాల ద్వారా సరుకుల పంపిణీని చేపట్టేందుకు అడుగులు వేస్తోన్నది. పైలట్ ప్రాజెక్టుగా త్వరలో జిల్లాలోని కొన్ని రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసి వాటి పనితీరు ఆధారంగా విస్తరించాలని భావిస్తోన్నది. ఈ రేషన్ ఏటీఎం నుంచి సరుకులు తీసుకోవాలంటే ఖచ్చితంగా కార్డులోని కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు యంత్రం వద్దకు వెళ్లి వివరాలు నమోదు చేసి వేలిముద్రని ప్రామాణీకరణ చేయాల్సి ఉంటుంది. అప్పుడే యంత్రం నుంచి సరుకులు విడుదల అవుతాయి. అయితే ఇందుకోసం కాస్తంత విశాలమైన రేషన్ దుకా ణం ఉండాలి. అలానే బ్రాడ్‌బ్యాండ్ సదుపా యం వంటివి కలిగి ఉండాలి. డీలర్ ఆ యంత్రంలో సరుకులు అయిపోతూనే ఫిల్లింగ్ చేయాల్సి ఉంటుం ది. 25 అడుగుల పొడవు, 35 అడుగుల వెడల్పు ఉన్న రేషన్ దుకాణా లు అయితే ఈ యంత్రాల ఏర్పాటుకు సరిపోతాయి. పైలట్ ప్రాజెక్టుగా కొన్ని యంత్రాలు సమకూర్చుకుని ఎంపిక చేసిన షాపులలో ఏర్పాటు చేసి వాటి పనితీరుని పరీక్షించా లని ఆ శాఖ భావిస్తున్నది. ఇవి 24 గం టలు అందుబాటులో ఉండటం వల్ల కార్డు దారులు ఏ సమయంలోనైనా వెళ్లి సరుకులు తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

అక్రమాలకు చెక్ చెప్పేలా..

ప్రస్తుతం రేషన్ పంపిణీ నెలలో కొన్ని రోజుల పాటు మాత్రమే జరుగుతున్నది. అది కూడా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, తిరిగి సాయంత్రం నాలుగు నుంచి రాత్రి 8 గంటల వరకు సరుకులను డీలర్లు పంపిణీ చేస్తున్నారు. కొన్ని షాపుల్లో స్టాకు త్వరితగతిన అయిపోతుండటంతో నోస్టాక్ బోర్డులు పెడుతున్నారు. దాంతో వేరే దుకాణానికి వెళితే మీ కార్డు ఇక్కడ కాదు అని తిప్పి పంపేస్తున్నారు. కొందరైతే ఈ-పోస్ యంత్రాలను కార్డుదారుల ఇళ్ల వద్దకే తీసుకెళ్లి వేలిముద్రలను ప్రామాణీకరణ చేసి సరుకుల బదులు నగదు చేతిలో పెట్టి వాటిని బ్లాక్ మార్కెటింగ్‌కు తరలిస్తున్నారు. రేషన్ ఏటీఎంల ద్వారా కొంతమేరకు అక్రమాలకు చెక్ పెట్టొచ్చని పౌరసరఫరాల శాఖ భావిస్తున్నది.



రేషన్ ఏటీఎం

తుళ్లూరులో 24న జాబ్‌మేళా

తుళ్లూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో 24న ఉదయం 10 గంటల నుంచి తుళ్లూరులోని సీఆర్డీఏ స్కిల్ హబ్ కేంద్రంలో జాబ్‌మేళా ఏర్పాటు చేశారు. ఈ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అమరావతి పరిసర ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. బీటెక్, డిగ్రీ ఇంటర్, పది, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఎంసీఏ, డిగ్రీ, పీజీ విద్యార్థులు జాబ్‌మేళాకు హాజరుకావచ్చు. ఎంపికైన అభ్యర్థులకు రూ.10,000 నుంచి రూ.40,000 వరకు వేతనం ఇవ్వనున్నారు. కొన్ని ఉద్యోగాలకు అదనంగా ఇన్సెంటివ్‌లు, ట్రాన్స్‌పోర్ట్, ఫుడ్ అండ్ అకామిడేషన్, ఇతర అలవెన్సులు సైతం లభించనున్నాయి. జాబ్‌మేళా వివరాలకు శంకర్ 9848424207, శ్రీకర్ 9963425999 నెంబర్లలో కాల్ చేయవచ్చు.



పిండ ప్రదానాల్ల జనంతో కిక్కిరిసిన పుష్కరఘాట్

కృష్ణమ్మ చెంతన కిటకిట

పిండ ప్రదానాలకు పోటెత్తిన జనం

అమరావతిలో మహాలయ అమావాస్య సందడి



వారసులతో పిండ ప్రదానాలు చేయిస్తున్న పురోహితులు

అమరావతి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆదివారం మహాలయ అమావాస్య. ఈ రోజున పితృ దేవతలకు పిండప్రదానం చేస్తే వారికి ముక్తి కలిగి ఆత్మశాంతిస్తుందని ప్రజల నమ్మకం. పోటెత్తిన జనంతో కృష్ణానదీ తీరం కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా జనం అమరావతి చేరుకుని అమరేశ్వరస్వామి ఆలయ సన్నిధిలోని కృష్ణానది పుష్కరఘాట్ వద్ద పితృదేవతలకు పిండప్రదానం చేశారు. ఘాట్‌లో మెట్లు సగానికిపైగా నీటిలో మునిగి ఉండటంతో పిండ ప్రదానాలకు స్థలం చాలక నదీతీరం కిక్కిరిసిపోయింది. పురోహితులు, జంగందేవరలు కూడా పెద్దసంఖ్యలో తరలివచ్చి పిండ ప్రదాన పూజలు నిర్వహించారు. గతంలో ఏ ఉత్సవానికి లేనంతగా జనం తరలిరావడంతో అమరావతిలోని ప్రధాన సెంటర్ నుంచి ఆలయం వరకు వాహనాలతో ట్రాఫిక్ స్తంభించింది.



8

సహజసిద్ధ అందాల నెలవంక.. సూర్యలంక!

● బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబవుతున్న తీరం
● మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే..పర్యాటకం పరుగులు

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం..

6

బాపట్ల శాస్త్రవేత్తకు అంతర్జాతీయ యంగ్ సైంటిస్ట్ అవార్డు

● వన్యపట్టుపురుగులపై పరిశోధనకు అంతర్జాతీయ గుర్తింపు



అరండల్‌పేట స్టేషన్‌లో సీఐతో మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్

వేగంగా, పారదర్శకంగా సేవలు

పోలీస్‌స్టేషన్ల తనిఖీ ఉద్దేశమదేనన్న ఎస్పీ

అధికారులకు వకుల్‌జిందాల్ పలు సూచనలు

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు వేగంగా, పారదర్శకతతో కూడిన సేవలు అందేలా చూడటానికే పోలీస్‌స్టేషన్లను తనిఖీ చేస్తున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. ఆదివారం అరండల్‌పేట, పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లలో ఎస్పీ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ల పరిసరాలను, రికార్డులను, పెండింగ్ కేసుల పురోగతి, సీసీ కెమేరాల పనితీరు, సీసీటీవీ ఫుటేజీల భద్రత, లాకప్ గది, వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు తదితరాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరును సమీక్షించారు. సిబ్బంది హాజరు సక్రమంగా ఉండేందుకు రోల్‌కాల్ నిర్వహించాలన్నారు. ప్రజల ఫిర్యాదులకు వేగంగా స్పందిస్తూ, వారికి పారదర్శకతతో కూడిన సేవలు అందించాలని అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించరాదని, రౌడీషీటర్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రాత్రిపూట గస్తీని పటిష్ఠ పరిచి, ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టాలన్నారు. అనవసరంగా రోడ్లపై తిరిగే వారికి తగిన రీతిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట డీఎస్పీ అరవింద్, సీఐలు వెంకటేశ్వర్లు, ఆరోగ్యరాజు, అళహరి శ్రీనివాస్, ఎస్ఐలు పాల్గొన్నారు.

● గుంటూరు ఉప రవాణా కమిషనర్ సీతారామిరెడ్డి , గుంటూరు ప్రాంతీయ రవాణా అధికారి .శ్రీహరి, జిల్లా జైలు సూపరింటెండెంట్ కాంతరాజు తదితరులు ఎస్పీ వకుల్‌జిందాల్‌ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాలతో సత్కరించి, మొక్కలను అందజేశారు.

ఎండ.. వాన

● మధ్యాహ్నం వరకు భగభగ ● సాయంత్రం నుంచి కుండపోత ● గుంటూరులో రోడ్లన్నీ జలమయం ● జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండ తీవ్రత నెలకొన్నది. మధ్యాహ్నానికి భానుడు భగభగమంటూ మండిపోయాడు. సాయంత్రం ఒక్కసారిగా వాతావర ణంలో విపరీత మార్పులు చోటుచేసుకోవడం. చీకట్లు కమ్ముకుంటూ ఆకాశం మేఘావృతమవడం.. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం. ఇదీ రెండు మూడు రోజులుగా గుంటూరునగరంలో నెలకొన్న పరిస్థితి. ఆదివారం కూడా అలాగే సాయంత్రానికి కుండపోత వర్షం పడటంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని ప్రధాన రహదారులు పది నిమిషాల వర్షానికే జలమయంగా మారిపోయాయి. దీంతో ఎక్కడికక్కడ రాకపోకలు స్తంభించిపోయాయి. శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఆదివారం ఉదయం ఎండ రాగా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే సాయంత్రం ఒక్కసారిగా ఆకాశం మేఘావృ తమై రాత్రి వరకు వర్షం పడుతూనే ఉంది. జిల్లా అంతటా ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురిశాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు మునిగి పోయి జనం తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. గుంటూరులోని బ్రాడీపేటలోని పలు వీధులు చెరువులను తలపించాయి. కంకరగుంట ఆర్‌యూబీ, మూడు వంతెల వద్ద అయితే షరామామూలుగానే వరద నీరు ముంచెత్తడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చుట్టుగుంట శివరామ్‌నగర్, శాంతిన గర్, హనుమాన్‌నగర్, శ్రీలక్ష్మీనగర్, శ్రీరామ్‌నగర్ లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు తటాకాల ను తలపించాయి. అమరావతి, పాతగుంటూరు శివారు కాలనీల్లో రోడ్లపైకి వర్షపునీరు చేరింది. వర్షపు నీరు ముంపుతో రాకపోకలకు ద్విచక్రవాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అర్ధరాత్రి వరకు వర్షం పడుతూనే ఉంది.



గుంటూరు : బ్రాడీపేట రెండో లైనులో వరద నీరు ఇలా....



గుంటూరు : బ్రాడీపేట శారదా నికేతన్ ఆవరణలోకి చేరిన వర్షపునీరు

● భారీవర్షాలతో తాడికొండలో కొండవీటి వాగు ఉధృతంగా ప్రవ హిస్తుంది. పెదనందిపాడు, మండలంలో ఆదివారం ఎడతెరిపిలేని వర్షంతో అటు రైతులు, ఇటు ప్రజలు ఉక్కిరిబిక్కిర య్యారు. కొల్లిపర మండలంలో ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా మబ్బులు కమ్ముకు వచ్చి ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వర్షం పడింది.

అతిసారపై అప్రమత్తం

ఇప్పటికి 80 మంది బాధితుల గుర్తింపు

రెడ్‌జోన్లలో 33 బృందాలతో ఇంటింటి సర్వే

ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో అతిసార ప్రబలుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ నెల 16 నుంచి ఇప్పటి వరకు జీజీహెచ్‌కి వచ్చిన బాధితుల ప్రకారం చూస్తే 80 మంది కేసులు ఉన్నట్లు తేలింది. నగరంలోని పాతగుంటూరు, సంగడిగుంట, ఎల్‌బీనగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా డయేరియా కేసులు నమోదయ్యాయి. దీంతో ఈ ప్రాంతాలను రెడ్‌జోన్‌గా గుర్తించి అధికారులు విస్తృతంగా సర్వే చేపట్టారు. అతిసార లక్షణాలు కనిపించిన ప్రాంతాల్లో 33 బృందాలతో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదివారం తెలిపారు. జీజీహెచ్‌లోని అత్యవసర వార్డు నుంచి సాధారణ వార్డులకు 13 మందిని మార్చారని, 11 మంది కోలుకోవడంతో డిశ్చార్జి చేశారన్నారు. అతిసార లక్షణాలుతో చేరిన బాధితుల ప్రాంతాలైన పాత గుంటూరు, సంగడిగుంట, ఎల్‌బీనగర్ ప్రాంతాల్లో ఇంటింటా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే చేస్తున్న ప్రాంతాల్లో అతిసార లక్షణాలు ఉన్న ఆరుగురిని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చికిత్స అందించామని చెప్పారు. యూపీహెచ్‌సీలు రేయింబవళ్ళు పనిచేసేలా చర్యలు చేపట్టామని తెలిపారు. ఆర్‌ఓ/కుళాయి నీటిని ప్రతి ఒక్కరూ మరగ కాచి చల్లార్చి తాగాలని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని కలెక్టర్ నగరవాసులకు సూచించారు. అనారోగ్య లక్షణాలు ఉంటే తక్షణం దగ్గరలోని ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. వ్యాధుల సమాచారం అందించుటకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 0863-2234014 నంబరుతో ఏర్పాటు చేశామన్నారు. నగరపాలక సంస్థలు, పంచాయతీల పరిధిలో పారిశుధ్యం పక్కాగా చేపట్టాలన్నారు. తాగునీటిపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. రహదారి పక్కన తినుబండారాలు విక్రయాలను ఆదివారం నగరపాలక సంస్థ అధికారులు తనిఖీ చేశారు.

స్పష్టతలేని లక్ష్యంతో ఫలితం శూన్యం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): స్పష్టమైన లక్ష్యం లేనప్పుడు ఎన్ని సంవత్సరాలపాటు శిక్షణ తీసుకున్నా అనుకున్నది సాధించలేమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల కోసం ఇచ్చే 6 నెలల ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ఆదివారం ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన రెండో అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఏటా 2.5 లక్షల నుంచి మూడు లక్షల మందికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఉద్యోగాలు అందుతూ ఉంటే.. అందులో రాష్ట్ర వాటా ఒకటిన్నర శాతంగా ఉందన్నారు. ఎందుకంత వెనుకంజలో ఉన్నామనే అంశంపై స్టడీ చేసి శిక్షణా వ్యవస్థను నిర్మించాలని నిర్ణయానికి వచ్చామన్నారు. ఈ ఆరు నెలల శిక్షణ కాలంలో ఏ పోటీ పరీక్షనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నటువంటి కామన్ సిలబస్ బోధిస్తూ ఆయా నోటిఫికేషన్లు ఇచ్చిన వెంటనే అదనంగా ఉన్నటువంటి పోర్షన్ మీద కోచింగ్ ఇచ్చి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని నింపడమే ప్రధాన కర్తవ్యంగా శిక్షణా విధానం ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్ వంటి నోటిఫికేషన్లు ఎప్పుడెప్పుడు వచ్చేది, వయో పరిమితి తదితర వివరాలను విజయసాధన కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కిషోర్ వివరించారు. మోడల్ పేపర్, సాఫ్ట్‌వేర్ తదితర అంశాలకు సంబంధించినటువంటి మెళకువలు అన్నీ నిపుణులు లీలా ప్రసాద్ తెలియజేశారు. పేర్లు నమోదు చేసుకున్నవారికి ఈ నెల 28న ఆన్‌లైన్ పరీక్ష జరిపి, 30వ తేదీ పరిచయ కార్యక్రమం, వచ్చే నెల 2న విజయదశమి నుంచి కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సదస్సుకు పిడికిటి తిలక్ బాబు అధ్యక్షత వహించారు. భారీ సంఖ్యలో అభ్యర్థులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం..

● ఒకరు మృతి.. మరొకరు చావుబతుకుల్లో

ప్రత్తిపాడు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధం ఒకరి మరణానికి దారితీయగా.. మరొకరు చావు బతుకుల మధ్య పోరాడుతున్నారు. వివరాలలోనికి వెలితే మండలంలోని గనికపూడి గ్రామనికి చెందిన రేగల బ్రహ్మయ్య (48) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామానికి చెందిన షేక్ బాజీకి 20 ఏళ్ల క్రితం వివాహం కాగా.. ఐదేళ్లకే కిడ్నీ వ్యాధితో భర్త సైదులు మరణించాడు. రేగల బ్రహ్మయ్యతో పరిచయం ఏర్పడడంతో.. 8 సంవత్సరాల నుంచి బాజీ తన ఇద్దరు కుమారులతో కలిసి తుమ్మలపాలెం గ్రామంలో ఉంటోంది. కొంత కాలంగా బ్రహ్మయ్య మద్యం తాగి వచ్చి ఇంటిలో గొడవ పడుతూ ఉన్నాడు. దీంతో తన ఇద్దరు పిల్లలు పెద్దవారు అవుతున్నారని, తనకు ఇబ్బందిగా ఉందని ఇక నుంచి ఇంటికి రావద్దంటూ బాజీ తేల్చి చెప్పింది. ఈ క్రమంలో కొంత కాలంగా బాజీకి దూరంగా ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి మద్యం తాగి తుమ్మలపాలెంలో ఉంటున్న బాజీ వద్దకు వచ్చిన బ్రహ్మయ్య వచ్చాడు. ఇది తాను కట్టించిన ఇల్లు అని.. ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. తనతో తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. తల్లిపై జరుగుతున్న దాడిని అడ్డుకునే ప్రయత్నంలో కత్తి తగిలి ఒక కుమారుడికి గాయాలు అయ్యాయి. ఈ గొడవలో వీరిని వెంబడించబోయి మద్యం మత్తులో మెట్లు దిగుతూ కాలు జారి బ్రహ్మయ్య కింద పడిపోయాడు. దీంతో తీవ్రంగా గాయపడి అతను చనిపోయాడు. వెంటనే కొడుకులు బాజీని స్థానికంగా ఉన్న కేఎంసీలో చేర్పించారు. అక్కడ ప్రాణాపాయ స్థితిలో బాజీ చికిత్స పొందుతోంది. ఈ మేరకు ప్రత్తిపాడు ఎస్ఐ నరహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మెట్లపై పడి మరణించిన బ్రహ్మయ్య

ప్రకాశం బ్యారేజి వద్ద కొనసాగుతున్న వరద ఉధృతి

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు ప్రధాన వాగుల నుంచి 2,43,689 క్యూసెక్కుల వరదనీరు ఆదివారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్ శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం నమోదు అవుతుండగా దిగువకు 2,29,225 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 7,634, పశ్చిమ డెల్టాకు 6830 క్యూసెక్కులు వదులుతుండగా, గుంటూరు చానల్ కాలువకు నీటి విడుదల నిలిపివేశారు. వరద ఉధృతి కొనసాగుతుండడంతో దిగువ ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

సాగర్ 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

విజయపురిసౌత్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎగువున ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం 587.60 అడుగులు ఉంది. ఇది 305.86 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,500, ఎడమ కాలువ ద్వారా 8,807, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,657, 16 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగులు, 10 క్రస్ట్‌గేట్లను పది అడుగులు మేర ఎత్తి 2,70,938, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 3,25,602 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి 3,25,602 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో ఆదివారం 41 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. పవర్ జనరేషన్ ద్వారా 16,600, లీకుల ద్వారా 400, 11 గేట్లను నాలుగు మీటర్లు ఎత్తి 3,30,616, మొత్తం 3,47,616 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

అధైర్య పడకు.. మేమున్నాం..

● టీడీపీ కార్యకర్తను చూసి చలించిన సీఎం ● రూ. 10 లక్షలు అందిస్తామంటూ హామీ

మాచర్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): 'అలేఖ్యరావు ఎలా ఉన్నావు.. ఆరోగ్య పరిస్థితి ఏంటి.. కోలుకున్నావా..' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టీడీపీ కార్యకర్తను పరామర్శించి, తాము అండగా ఉంటామంటూ ధైర్యం చెప్పారు. గత శనివారం మాచర్ల పర్యటనలో భాగంగా కార్యకర్తలతో సీఎం సమావేశం అనంతరం.. ప్రత్యేకంగా మాచర్ల పట్టణానికి చెందిన ఆదూరి అలేఖ్యరావును ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి దగ్గరుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకెళ్లారు. అలేఖ్యను చూసిన చంద్రబాబు చలించిపోయారు. సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ రోజున వైసీపీ రౌడీ గ్యాంగ్ దాడి చేసి.. విచక్షణా రహితంగా కాళ్లూచేతులు విరగ్గొట్టడంతో పాటు కారుతో తొక్కించిన ఘటనలో గాయపడ్డ అలేఖ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు. పిల్లలు చదువులు ఎలా సాగుతున్నాయని సీఎం అడుగగా.. ఇద్దరు పిల్లలను ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి చదివిస్తున్నారని సమాధానమిచ్చారు. ఆపరేషన్ పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా.. ఇప్పటికి మూడుసార్లు కుడి కాలికి ఆపరేషన్ చేశారని, ఇప్పటికే రూ. 12 లక్షలు ఖర్చవగా ఎమ్మెల్యే భరించారని, మరో రెండు సార్లు ఆపరేషన్ చేయాల్సి ఉందని అలేఖ్య చంద్రబాబుకు తెలిపారు. 'నీలాంటి కరుడుగట్టిన పసుపు సైనికుడికి అన్యాయం జరగదు. అధైర్య పడకు.. మేమున్నాం.. మీ కుటుంబం సంక్షేమంతోపాటు నీ ఆరోగ్యానికి కూడా మేము భరోసా ఇస్తాం. మరో రూ. 10 లక్షలు నగదు నీకు అందజేస్తాం.' అని సీఎం హామీ ఇచ్చారు. అలేఖ్యరావు కుటుంబాన్ని కంటికి రెప్పలా చూసుకోవాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి సూచించారు.


అలేఖ్యరావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు

దూదేకుల అభ్యున్నతికి కృషి

● కార్పొరేషన్ చైర్మన్ నాగుల మీరా

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా, సామాజికంగా దూదేకలను బలోపేతంగా చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల మీరా అన్నారు. గుంటూరులో నూర్ బాషా, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. నాగుల్ మీరా మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. పీర్ మహమద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షలుగా ఉన్న జనాభాను ఒకటి, రెండు లక్షలుగా చూపిస్తూ దూదేకుల వారిని అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఇతర రంగాల్లో దూదేకులకు సరైన ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనంతరం లైజనింగ్ కమిటీ, కోర్ కమిటీకి రాష్ట్ర అధికార ప్రతినిధిగా డాక్టర్ ఉమర్ ముక్తార్‌ను నియమించారు. ముక్తార్ మాట్లాడుతూ తన తండ్రి చమన్ ఏర్పాటు చేసిన సంఘంలో పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు డాక్టర్ బాబు, షేక్ సలీం, డాక్టర్ దస్తగిరి, షేక్ సలీం, డి.మస్తానమ్మ, సాయిబాబా, విశ్రాంత డీఎస్పీ మహబూబ్ బాషా, విశ్రాంత తహసీల్దారు వలీ, లాల్‌వజీర్, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాగుల్ మీరా, పాల్గొన్న పీర్ అహమద్

బాపట్ల శాస్త్రవేత్తకు యంగ్ సైంటిస్ట్ అవార్డు

● వన్యపట్టుపురుగులపై పరిశోధనకు గుర్తింపు

బాపట్ల, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): బాపట్ల శాస్త్రవేత్తకు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించింది. భారతప్రభుత్వ వస్త్ర మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ సిల్క్ బోర్డులో సైంటిస్ట్-డిగా పనిచేస్తున్న డాక్టర్ మొహమ్మద్ ముజేరుద్దీన్‌బేగ్ జపాన్‌లోని క్యోటోలో నిర్వహించిన ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఎంటమాలజిలో ఈ అవార్డును పొంది దేశానికి గౌరవం తెచ్చిపెట్టారు. కర్లపాలెం మండల కేంద్రానికి చెందిన ఎండీ మొహిద్దీన్‌బేగ్ కుమారుడు డాక్టర్ మొహమ్మద్ ముజేరుద్దీన్ బేగ్. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పరిధిలోని బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యాభ్యాసం పూర్తిచేశారు. బాపట్ల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, వ్యవసాయక కళాశాలలో అగ్రికల్చరల్ బీఎస్సీ పూర్తి చేశారు. ఉత్తమ ర్యాంక్‌తో ఢిల్లీలోని ఐసీఏఆర్‌లో ఏజీ ఎమ్మెస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఉద్యోగం పొంది జపాన్ వెళ్లిన.. ఆయన అక్కడ పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రతి తరగతిలో స్కాలర్‌షిప్ పొందుతూ ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఆయన 125 దేశాలలో యంగ్ సైంటిస్ట్ అవార్డును అందుకున్నారు. ఆయన నిర్వహించిన అనేక సెమినార్‌లకు అవార్డులు లభించాయి. డాక్టర్ ఎంఎంబేగ్ తన పీహెచ్‌డీ పరిశోధనలో ఎరిపట్టుపురుగు అభివృద్ధి, ప్రజావనంలో ఆహారం పాత్రను ఆధ్యయనం చేశారు. ఆయన పరిశోధనలో ఎయిలాంథస్ అల్టిస్సిమా అనే కొత్త అతిధ్య వృక్షం అనుకూలతను విజయవంతంగా నిరూపించడమే కాకుండా కృత్రిమ ఆహార రూపకల్పనలో కూడా మెరుగులు చేర్చి శీతల ప్రాంతాలలో సంవత్సరం పొడుపున ఎరిపట్టు పురుగుల పెంపకం సాధ్యమయ్యే మార్గాన్ని సూచించారు. గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధి, స్థిరమైన పట్టు ఉత్పత్తికి ఆయన చేసిన పరిశోధనకు ఉన్న ప్రాముఖ్యత కారణంగా.. ఈ విజయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతను పలువురు ప్రముఖులు అభినందించారు.


ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ ఎంటమాలజిలో అవార్డు అందుకుంటున్న డాక్టర్ మొహమ్మద్ ముజేరుద్దీన్‌బేగ్

అబ్దుల్‌కలాం స్ఫూర్తితో: డాక్టర్ ముజేరుద్దీన్‌బేగ్

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం, ఎంఎస్ స్వామినాథన్‌లను స్ఫూర్తిగా తీసుకొని చదువుకున్నాను. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేసి, భవిష్యత్తులో మంచి పరిశోధనలు చేసి ఉన్నతంగా నిలిచేవిధంగా శ్రమిస్తాను. పట్టుపరిశ్రమను అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి సల్పుతాను. పట్టు కుటీ పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేవిధంగా పరిశోధనలు విజయవంతం చేస్తాను. సంజీవనిగా పని చేసే ఉన్నతమైన పుట్టగొడుగుల పెంపకంపై పరిశోధనలపై దృష్టిసారిస్తాను.

శ్రేష్ట హాస్పిటల్స్‌కు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు


సినీ హీరోయిన్ రాశీ ఖన్నా నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ యడ్లవల్లి సుష్మిత


పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నుంచి అవార్డు అందుకుంటున్న డాక్టర్ గొట్టిపాటి నాగార్జున

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక టైమ్స్ ఆఫ్ ఇండియా అవార్డ్స్- 2025లో గుంటూరు శ్రేష్ఠ హాస్పిటల్స్ రెండు ప్రత్యేక అవార్డులను సొంతం చేసుకుంది. ఎమర్జింగ్ లీడర్ ఇన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డును హాస్పిటల్స్ డైరెక్టర్లు డాక్టర్ యడ్లపల్లి సుష్మిత, సర్వీస్ ఎక్సలెన్స్ ఇన్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ అవార్డును డాక్టర్ గొట్టిపాటి నాగార్జున అందుకున్నారు. డాక్టర్ గొట్టిపాటి నాగార్జున మాట్లాడుతూ శ్రేష్ఠ హాస్పిటల్ తమ అత్యుత్తమ సేవలకు ప్రతిఫలంగా అరుదైన గౌరవాలను అందుకుంటోందని సంతోషం వ్యక్తం చేశారు. క్లిష్టమైన గుండె, రక్తనాళ సమస్యల చికిత్సలో సరికొత్త చికిత్సలను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తమ బృందం కృషితోనే తమకు ఈ స్థాయిలో గుర్తింపు వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. అవార్డులు అందుకున్న వైద్యులను డాక్టర్లు, నిపుణులు, ఆస్పత్రి సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

లక్ష్యం దిశగా రైలు మార్గాల ప్రాజెక్టులు

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులకు ఐదు నెలల్లో ప్రాధాన్యం పెరిగింది. ముఖ్యంగా నిర్మాణ దశలో ఉన్న నూతన రైలు మార్గాలు, డబ్లింగ్ ప్రాజెక్టులను లక్ష్యం మేరకు పురోగతి సాధించే దిశగా పనులు జరుగుతున్నాయి. డీఆర్ఎం సుధేష్ణ సేన్ ప్రతివారం ఏదో ఒక సెక్షన్‌లో క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను నిర్దేశిస్తున్నారు. దాంతో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నల్లపాడు - నంద్యాల సెక్షన్‌లో కొంత మార్గంలో ఇటీవలే 12 కిలోమీటర్ల దూరం డబ్లింగ్‌ని పూర్తి చేశారు. అలానే మరికొన్ని ప్రాజెక్టులను కూడా ఈ ఏడాది నవంబరు, డిసెంబరు నెలల్లో కొంత మేరకు పూర్తి చేసేందుకు లక్ష్యాలను నిర్దేశించారు.

● నడికుడి - శ్రీకాళహస్తి నూతన రైలు మార్గంలో ఇప్పటికే 90 కిలోమీటర్ల దూరం సెక్షన్ పూర్తి అయింది. డిసెంబరు నాటికి కనిగిరి వరకు పూర్తి చేసి.. కొత్త సంవత్సరంలో అక్కడి నుంచి ఒక రైలుని ప్రవేశ పెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అమరావతి రాజధానికి కీలకమైన నంబూరు - ఎర్రుబాలెం రైలు మార్గం 56.33 కిలోమీటర్లకు సంబంధించి రెవెన్యూ శాఖ భూసేకరణ ప్రక్రియని కొనసాగిస్తోంది. నల్లపాడు - నంద్యాల సెక్షన్‌లో దిగువమెట్ట - గాజులపల్లి మధ్యన 40 కిలోమీటర్ల దూరం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉంది. అటవీ, వన్యప్రాణి తదితర శాఖల అనుమతులన్నీ రావడంతో సొరంగ మార్గంతో పాటు ఈ సెక్షన్‌ని నిర్మిస్తున్నారు. వచ్చే ఏడాది ఆఖరుకల్లా పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు. నవంబరు నాటికి గాజుపల్లి - నంద్యాల సెక్షన్ పూర్తి చేస్తామని గుంటూరు రైల్వే డీఆర్ఎం సుధేష్ణ సేన్ పేర్కొన్నారు. నల్లపాడు - పగిడిపల్లి సెక్షన్‌లో డబ్లింగ్ ప్రాజెక్టుని విష్ణుపురం - మిర్యాలగూడ - కుక్కడం మధ్యన 30 కిలోమీటర్ల దూరాన్ని మరో ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించుకొన్నారు.

● సరుకు రవాణ విషయంలో 3.809 మిలియన్ టన్నులు లోడింగ్ చేసి గత ఏడాది కంటే 6.1 శాతం పెరుగుదలతో రూ. 712 కోట్లు ఆర్జించింది. 9 లెవల్ క్రాసింగ్ గేట్లు తొలగించి వాటి స్థానంలో ఆర్‌యూబీ, ఎల్‌హెచ్ఎస్, ఆర్‌వోబీలను నిర్మించి 4 ఇంటర్ లాకింగ్ చేయబడ్డాయి. స్క్రాప్ డిస్పోజల్ ద్వారా రూ. 20 కోట్ల లక్ష్యం కాగా 4,976 మెట్రిక్ టన్నులు డిస్పోజ్ చేసి రూ. 21.75 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

● అమృత్‌స్టేషన్ పునరాభివృద్ధి కింద మంగళగిరి స్టేషన్‌ని ఈ నెలాఖరు ప్రారంభిస్తామని డీఆర్ఎం సుధేష్ణ సేన్ తెలిపారు. ప్రయాణికుల సంఖ్య పెరగడం వల్ల ఆదాయం 12.29 శాతం పెరిగిందన్నారు. క్యాటరింగ్ ద్వారా కూడా 20 శాతం అదనపు ఆదాయం పెరిగిందని చెప్పారు. నంబూరు స్టేషన్‌లో అప్‌లూప్‌ని కామన్‌లూప్‌గా మార్చడం జరిగిందని డీఆర్ఎం వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 145, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

యువకుడిపై పోక్సో కేసు నమోదు

తాడికొండ, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఇంటర్ విద్యార్థిని ప్రేమ పేరుతో లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న యువకుడిపై తాడికొండ పోలీసులు పోక్సో చట్టం కింద శనివారం రాత్రి నమోదు చేశారు. సీఐ వాసు వివరాల మేరకు.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక గుంటూరులోని కళాశాలలో ఇంటర్ చదువుతోంది. పది నెలలుగా తాడికొండ గ్రామానికి చెందిన షేక్.అస్లాం అనే యువకుడు ప్రేమ పేరుతో బాలిక వెంటపడి వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో బాలిక తల్లిదండ్రులకు, తాతయ్యకు విషయాన్ని తెలియజేసింది. బాలిక తాతయ్య ఆ యువకుడిని పలుమార్లు హెచ్చరించిన తన తీరు మార్చుకోలేదు. అంతే కాకుండా తన ప్రేమను ఒప్పుకోక పోతే చంపుతానని బాలిక తాతయ్యను బెదిరించాడు. దీంతో తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

108 అంబులెన్స్, ద్విచక్ర వాహనం ఢీ

● ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

కొల్లూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనం, 108 అంబులెన్స్ వాహనం ఎదురెదురు ఢీకొనడంతో.. ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. ఆదివారం ఎస్ఐ అమరవర్ధన్ తెలిపిన వివరాల మేరకు.. నిజాంపట్నం మండలానికి చెందిన 108 అంబులెన్స్ పేషెంట్‌ను తెనాలి వైద్యశాలకు తీసుకెళ్తోంది. కొల్లూరు గాంధీనగర్ వద్ద కొల్లూరుకు చెందిన ముగ్గురు యువకులు వేమూరు వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తూ అంబులెన్స్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో షేక్ నరేష్ (19) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వెనుక కూర్చున్న పాలపర్తి రామకోటేశ్వరరావు, అక్షయ అభిజిత్ స్వల్పంగా గాయపడ్డారు. నరేష్, రామకోటేశ్వరరావును, పేషెంట్ వేర్వేరు 108 అంబులెన్స్‌లలో తెనాలి వైద్యశాలకు తరలించారు. నరేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామకోటేశ్వరరావు చికిత్స పొందుతున్నాడు. అక్షయ్ అభిజిత్, అంబులెన్స్ డ్రైవర్ ముద్రబోయిన సుబ్బారావును ఎస్ఐ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

సూర్యఘర్.. జాప్యం

(5వ పేజీ తరువాయి)

ఆశించిన స్థాయిలో ఆదరణ కానరావడంలేదు. ఇప్పటి వరకు పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో సూర్యఘర్ పథకానికి సంబంధించి 1,16,174 దరఖాస్తులను విద్యుత్ అధికారులు ఆమోదించారు. ఇందులో ఇప్పటి వరకు మూడు జిల్లాల్లో కలిపి 5,909 యూనిట్లు మాత్రమే ఏర్పాటు చేశారంటే అధికారుల నిర్లక్ష్యం ఏవిధంగా ఉందో తెలుసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితం, డ్వాక్రా సంఘ సభ్యులకు ప్రాధాన్యం ఇచ్చినా ఫలితం అంతంత మాత్రంగానే ఉంది. డాబా ఇళ్లు లేకపోయినా.. ఖాళీ స్థలాల్లోనూ సోలారు ప్యానల్స్ ఏర్పాటు చేసుకోండని కోరుతున్నా వినియోగదారులు ముందుకు రావడంలేదు.

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ అంతంతే..

ప్రభుత్వ కార్యాలయాల్లోనూ సోలార్ ప్యానల్స్ ఏర్పాటుపై ఇప్పటికే సర్వే నిర్వహించారు. అయితే సౌరశక్తి యూనిట్ల ఏర్పాటు నామమాత్రంగా కూడా లేదు. ఆయా కార్యాలయాల్లో సోలార్ యూనిట్లు ఏర్పాటులో అధికారులు విఫలమయ్యారన్న విమర్శలున్నాయి.

ఆ కామాంధుడిని మాకు అప్పగించండి

● పోలీస్ స్టేషన్ వద్ద గ్రామస్థుల ఆందోళన


ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడిని తమకు అప్పగించండంటూ రావిపాటివారిపాలెం గ్రామస్థులు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ వద్ద ఆదివారం ఆందోళన చేశారు. రావిపాటివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రం చేసే స్కావెంజర్ భర్త వానిమళ్ల సామియేలు ముగ్గురు చిన్నారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడంపై పోక్సో కింద కేసు నమోదు చేసి అదుపులోనికి తీసుకున్నారు. పోలీసుల అదుపులో వృద్ధుడు ఉన్నాడన్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. చిన్నారులు ముగ్గురు ఆస్పత్రిలో ఏడుస్తూ.. ఉన్నారని మహిళలు ఆక్రోశం వెల్లగక్కారు. తమకు సామియేలును అప్పగించాలంటూ పట్టుబట్టారు. భార్య చేయాల్సిన ఉద్యోగాన్ని అతను చేస్తుంటే అధికారులు ఎందుకు ఊరుకున్నారంటూ ప్రశ్నించారు. విద్యాశాఖ అధికారులు ఈ ఘటనపై కనీసం విచారణ కూడా చేయలేదని.. ఇందులో హెచ్ఎంతో పాటు ఎంఈవోను బాధ్యులను చేస్తూ కేసు నమోదు చేయాలన్నారు. ప్రత్తిపాడు ఎస్ఐ నరహరి వారికి సర్దిచెప్పి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.



గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి భరోసా : ఎమ్మెల్యే నసీర్



బాధిత కుటుంబానికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడే పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత భరోసా ఇస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన బాధిత మహిళ కొండేటి జ్యోతి కుటుంబానికి 2లక్షల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యరంగానికి కూటమి ప్రథమ ప్రాధాన్యిస్తోందని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు నిత్యం కృషి చేస్తోందని చెప్పారు. అనారోగ్య పీడితులను సీఎం సహాయ నిధిని నుంచి ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు ఇంటికి పెద్ద కొడుకుగా నిలుస్తున్నారని చెప్పారు.

అథ్లెటిక్ రాష్ట్ర పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఈనెల 26 నుంచి 29 వరకు జరిగే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే అండర్-18, 20 బాల, బాలికల జిల్లా జట్టును ఎంపిక చేసినట్టు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26న అల్లూరి సీతారామరాజు స్టేడియంలో తమ వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డుతో గుంటూరు జట్టు కోచ్ రవికి రిపోర్టు చేయాలని సూచించారు.

స్వచ్ఛంద సేవా సంస్థల కృషి అభినందనీయం



సైకిళ్లు అందుకున్న చిన్నారులతో మస్తానయ్య, శివమోహన్ తదితరులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకునేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని బృందావన్‌గార్డెన్స్, శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి అధ్యక్షుడు చిటిపోతు మస్తానయ్య పేర్కొన్నారు. డీఎస్ కల్యాణ మందిరం సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్, వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం 10 స్వచ్ఛంద సంస్థలకు రూ.5లక్షల విలువ కల్గిన 50 సైకిళ్లు, పడక మంచాలు, అంధ విద్యార్థులకు ఆడియో వీడియో రికార్డులు, రీడింగ్, రైటింగ్ ప్యాట్లు, 256 పెన్ డ్రైవ్స్, నోటు పుస్తకాలు అందజేసే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కల్యాణమందిరం నిర్వాహకులు డోగిపర్తి శివమోహన్, డీవీ సాంబశివరావు, డోగిపర్తి సుబ్బారావు, రామకృష్ణ, ఆలపాటి ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో.. పెరుగుతున్న అట్రాసిటీ కేసులు

● కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి



ప్రసంగిస్తున్న ఆండ్ర మాల్యాద్రి, పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): దళితులు, బహుజనులపై జరుగుతున్న అత్యాచారాలు, అట్రాసిటీ ఘటనలపై ప్రభుత్వం, పోలీస్ వ్యవస్థ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి ఆరోపించారు. స్థానిక బ్రాడీపేట, సీపీఎం కార్యాలయంలో ఆదివారం సంఘ జిల్లా కార్యదర్శి నవీన్ ప్రకాష్ అధ్యక్షతన దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేసుల్లో ఎఫ్ఐఆర్ బలహీనంగా నమోదు చేస్తున్నారని, దీంతో బాధితులకు న్యాయం జరగట్లేదన్నారు. ప్రముఖ న్యాయవాది శిఖా సురేష్ మాట్లాడుతూ కేసులను తేలికగా తీసుకుంటే న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న విజయవాడలో జరిగే నిరసనల్లో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో లక్ష్మణరావు, కమాలకర్, పాశం రామారావు, చిరంజీవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడే అనేక సమస్యలకు మూలం

● సైక్రియాట్రిస్ట్ డాక్టర్ సురేష్‌కుమార్

గుంటూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఉరుకులు, పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడే అనేక సమస్యలకు మూలమవుతోందని సైక్రియాట్రిస్ట్ డాక్టర్ కె.సురేష్‌కుమార్ తెలిపారు. ప్రపంచ అల్జీమర్స్ డే సందర్భంగా అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆరోగ్యసభలో ఆయన ప్రసంగించారు. కొన్ని విషయాలు మనం మరిచిపోవటం సహజమని, అది తరువాత వెంటనే గుర్తుకొస్తుందని, కానీ రోజూ చేసే పనులు మర్చిపోవటం, ఎలా చేయాలో మర్చి పోవటమే అల్జీమర్స్ వ్యాధి లక్షణాలని తెలిపారు. మెదడులోని న్యూరాన్‌ల సంఖ్య గణనీయంగా తగ్గినప్పుడు ఈ సమస్య ఉత్పన్నం అవుతుందని, తొలిదశలో గుర్తించి తగు వైద్యం తీసుకుంటే నయమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. జీవనశైలిలో మార్పుతో ఒత్తిడి, అల్జీమర్స్ సమస్య రాకుండా చేసుకోవచ్చన్నారు. పజిల్స్ చేయటం, కొత్త విషయాలను నేర్చుకోవటం చేస్తూ ఉంటే అల్జీమర్స్ సమస్య రాకుండా నివారించుకోవచ్చన్నారు.

సభకు రావటానికి వణుకు ఎందుకు జగన్

● కనపర్తి శ్రీనివాసరావు



కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సింహం సింగిల్‌గా వస్తుందని ఎన్నికలకు ముందు ఉత్తర కుమార ప్రగల్బాలు పలికిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి నేడు 11 మంది ఎమ్మెల్యేలున్నా అసెంబ్లీకి రావటానికి ఎందుకంత వణికిపోతున్నాడని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు ప్రశ్నించారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్ రెడ్డంత పిరికివాడు దేశ రాజకీయాల్లో మరొకరు లేరని ఎద్దేవా చేశారు. 1994లో పీ.జనార్ధనరెడ్డి ప్రతిపక్ష హోదా యాచించకుండా సీఎల్పీ నేతహోదాలో హుందాగా సభకు వచ్చి సమస్యలపై పోరాడిన విషయం జగన్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. సభకు రాకుండా ఎమ్మెల్యే హోదా అనుభవించటం, జీతభత్యాలు తీసుకోవటం సిగ్గుచేటన్నారు. ఒకవేళ సభకు రాకూడదని నిర్ణయించుకుంటే ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సాధా రణ ఎమ్మెల్యేగా ఉన్న జగన్‌రెడ్డి సీఎంతో సమానంగా సభలో మాట్లాడే సమ యం ఇవ్వాలని కోరటం ఆయన ఫ్యాక్షన్ మనస్తత్వానికి అద్దం పడుతోందని అన్నారు. కొడాలి నాని, అంబటి రాంబాబు, రోజా రెడ్డి, వంశీ, జోగి రమేష్, పేర్ని నాని, ద్వారంపూడి, అప్పలరాజు, నారాయణస్వామి లాంటి ఆకురౌడీలు పక్కన లేకుంటే సభకు వచ్చి మాట్లాడే దమ్ము జగన్‌రెడ్డికి లేదని తేలిపోయిం దన్నారు. ముఖ్యమంత్రిగా, పులివెందుల ఎమ్మెల్యేగా ఘోరంగా విఫలమైన జగన్ అతి త్వరలో మద్యం కుంభకోణంలో శాశ్వతంగా జైల్లో సేద తీరక తప్పదని కనపర్తి స్పష్టం చేశారు.

ఆస్తిని ఆక్రమించి.. బెదిరిస్తున్నారు...

● వైసీపీ నాయకుల దౌర్జన్యంపై బాధితుల ధర్నా



కాంప్లెక్స్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): డెవలప్ పేరుతో అగ్రిమెంట్ చేసుకుని ఆ తరువాత ఆస్తి మొత్తాన్ని వారికే దక్కేలా మార్పులు చేసుకుని ఇప్పుడు ఆక్రమించి బెదిరిస్తున్నారంటూ గోరంట్ల అన్నపూర్ణ నగర్ చెందిన మక్కెన వీరాంజనేయులు వాపోయారు. ఆదివారం అన్నపూర్ణ నగర్‌లోని భవనంపైకి ఎక్కి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన అతడిని బీసీ నాయకులు కాపాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2020లో అప్పటి అధికార పార్టీకి చెందిన రెడ్డిపాలెం వారు రామచంద్రారెడ్డి, ప్రభాకర్‌రెడ్డితో కలిసి అభివృద్ధి చేసేందుకు ఒప్పందం చేసుకున్నానని, ఆ తర్వాత పలుమార్లు భవన నిర్మాణానికి వారి నుంచే కొంత మొత్తాన్ని వడ్డీకి తీసుకున్నానని తెలిపారు. అధికారంలో ఉండగానే పలుమార్లు ఆస్తికి సంబంధించి ఒప్పందాలతో పాటు ఆస్తి వారికి చెందేలా పత్రాలను సిద్ధం చేసుకున్నారన్నారు. ప్రస్తుతం వారి నుంచి తీసుకున్న డబ్బులు రూ.4 కోట్లయితే మొత్తంగా రూ.11 కోట్లు కట్టాలని బెదిరిస్తున్నారన్నారు. కొద్దిరోజుల కిందట భవనంలో ఉండగానే తన వద్దకు వచ్చి దాడి చేసి బెదిరించారని వాపోయారు. అంతేకాకుండా సమీపంలోని తన నివాసాన్ని కూడా దౌర్జన్యంగా ఆక్రమించుకుని ఇంటి నుంచి బయటకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు వారు తమపై దాడి చేయడమే కాకుండా చంపుతామని బెదిరిస్తున్నారని ఈ క్రమంలో తనకు న్యాయం చేయాలని కోరారు. దాడికి సంబంధించి నల్లపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు.

ట్రెక్కింగ్‌తో మానసిక, శారీరక వికాసం

● వైహెచ్ఏఐ గుంటూరు చాప్టర్ చైర్మన్ కొండయ్య

గుంటూరు(విద్య), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతులైన యువతీ, యువకులతో పాటు శరీరం సహకరించే ప్రతిఒక్కరూ ట్రెక్కింగ్‌ను ఒక అలవాటుగా చేసుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు విశ్వజనీన మానవుడిగా సంబంధాలు కలిగి ఉండవచ్చునని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గుంటూరు యూనిట్ చైర్మన్ డాక్టర్ కే.కొండయ్య అన్నారు. వైహెచ్ఏఐ గుంటూరు యూనిట్ సర్వసభ్య సమావేశం స్థానిక టీజేపీఎస్ కళాశాలలో ఆదివారం నిర్వహించారు. సభకు గుంటూరు యూనిట్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొండయ్య మాట్లాడుతూ కలుషిత వాతావరణంలో కృత్రిమంగా జీవించడానికి అలవాటుపడ్డ వారు ట్రెక్కింగ్ ద్వారా మరో సుందర స్వప్నాన్ని సహకారం చేసుకోవచ్చని చెప్పారు. గుంటూరు యూనిట్ వైస్ ప్రెసిడెంట్ జానకి, కేశవరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు గుణరంజన్, భాను, జాయింట్ సెక్రటరీ శ్రీలత, మెంబర్షిప్ ఇన్‌చార్జ్ మల్లికార్జునరావు, ట్రెజరర్ సుధాకర్, పీఆర్వో మేడూరి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సినిమా పాటల్లో సంస్కారం చందమామ

● సినీ సాహిత్య విశ్లేషకులు అమరాచారి

గుంటూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): అలనాటి సినిమా పాటల్లో సంస్కారం చంద మామలా ఉట్టి పడేదని ప్రముఖ సినీ సాహిత్య విశ్లేషకులు అమలాపురపు అమరాచారి తెలియజేశారు. బాడీపేటలోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో అమరా వతి సాహితీ మిత్రులు ఆదివారం నిర్వహించిన సాహిత్య సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చందమామ గురించి అనేక చిత్రాల్లో సినీ కవులు రాసిన పాటలను సోదాహరణంగా వివరించి ఆహుతులను రంజింప చేశారు. ఈ మాసం సినిమా గీతం శీర్షికన సభకు అధ్యక్షత వహించిన సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు మాట్లాడుతూ మాంగల్యబలం సినిమాలో శ్రీశ్రీ రాసిన 'వాడిన పూలే వికసించెనే' ప్రేమ యుగళగీతంలోని శబ్ద మాధుర్యం, భావ సౌందర్యం వివరించారు. 'ఈ మాసం కవి'గా శ్రీఅరుణం శ్రీనివాస్ (విశాఖపట్నం) పాల్గొని 'జనరల్ బోగి' అనే స్వీయ కవితా సంపుటి లోని కవితల్ని వినిపించారు. అమరావతి సాహితీ మిత్రులు ఫేస్‌బుక్‌లో వారం వారం నిర్వహిస్తున్న కవితల వర్క్ షాపుల్లో జూలై నెల ఉత్తమ కవి ప్రతి భా సత్కార విజేత 'ఈ మాసం కవి'గా పాల్గొన్న శ్రీఅరుణం శ్రీనివాస్‌ను రావి రంగారావు, టి.సేవకుమార్ ఘనంగా సత్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి కవులు హాజరయ్యారు.

వాటర్ ప్లాంట్, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తనిఖీలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు ఫాస్ట్ ఫుడ్, వాటర్‌ప్లాంట్, బేకరీలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గుజ్జనగుండ్ల, పట్టాభిపురం, నగరంపాలెం ఇతర ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. లైసెన్స్, నియమాలు పాటించని దుకాణాలపై కేసులు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో అసి స్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, తనిఖీ అధికారులు నర సింహారావు, వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ ఎంహెచ్‌వో రామారావు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత సేవలందిస్తున్న కార్మెల్ సేవాసదన్

● మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): మానసిక దివ్యాంగులను 15 ఏళ్లుగా చేరదీసి ఆదరిస్తున్న కార్మెల్ సేవాసదన్ ఆదర్శనీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. ఆదివారం గుంటూరులోని గోరంట్ల వద్ద గల కార్మెల్ సేవాసదన్‌ను డొక్కా మాణిక్య వరప్రసాద్ సందర్శించి 100 పండ్ల మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు భోజన వసతితో పాటు వైద్య సేవలను అందిస్తూ గోతాల స్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, విశ్రాంత పర్యావరణ ఆచార్యులు ఎల్.రత్తయ్య, సామాజిక విశ్లేషకులు టి.ధనుంజయరెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో డీబీఎఫ్ వ్యవస్థాపకుడు కొరివి వినయ్‌కుమార్, ఇన్నయ్య బెల్లంకొండ, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వలీ, పాల్గొన్న ఏఐవైఎఫ్ సభ్యులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి షేక్ వలీ డిమాండ్ చేశారు. కొత్తపేట, మల్లయ్య లింగంభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రొఫెసర్, లెక్చరర్, టీచింగ్, నాన్-టీచింగ్, లైబ్రరీ ఉద్యోగులతో పాటు ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. నోటిఫికేషన్ ఇచ్చే వరకు అభ్యర్థులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలన్నారు. డిమాండ్ల సాధనకై ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసనల్లో నిరుద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జంగాల చైతన్య, శ్రీనివాసరావు, చల్లా మరియదాసు, యశ్వంత్ పాల్గొన్నారు.

25న యూటీఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి

● పోస్టర్స్ ఆవిష్కరించిన నాయకులు

గుంటూరు (విద్య) సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఆర్థిక సమస్యలు, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర స్థాయిలో రణభేరి బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం రణభేరి బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ వెంకటేశ్వర్లు, ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబరు 15 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా రణభేరి జాతా నిర్వహిం చినట్లు అన్నారు. అన్నీ జిల్లాలలో జాతాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేశారని అన్నారు. ఈ రణభేరి ముగింపు సభ 25న గుంటూరు నగరంలోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ అకా డమిక్ విధానాలపై తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎం హనుమంతరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా సహాధ్యక్షులు జీ వెంకటేశ్వర్లు జిల్లా కార్యదర్శులు ఎం గోవిందు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

● నాలుగు కిలోల గంజాయి స్వాధీనం

గుంటూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని పట్టాభి పురం పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం హౌసింగ్ బోర్డుకాలనీ ఒకటో లైన్‌లో ఉంటు న్న బిహార్ రాష్ట్రానికి చెందిన రవీంద్రకుమార్, ప్రస్తుతం శ్రీనివాసరావు తోట తొమ్మిదో లైన్‌లో నివాసం ఉంటున్న బిహార్‌కు చెందిన ధరంవీర్, రూరల్ మండలం దాసరిపాలెంకు చెందిన షేక్ మొహమ్మద్ తదితరుల అరెస్ట్ చేసి వారి నుంచి నాలుగు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం పట్టాభిపురం పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను మీడియాకు హాజరు పరిచిన సీఐ గంగా వెంకటేశ్వర్లు వివరాలు వెల్లడించారు.



వివరాలు వెల్లడిస్తున్న పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు

ట్రాక్టర్ డ్రైవర్ హత్య కేసులో మరో ముగ్గురు...

స్థానిక నగరంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సీతమ్మ కాలనీ 1వలైనుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ వేముల రామాంజనేయులు హత్య కేసులో మరో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన బండారు కొండయ్యను గతంలోనే పోలీసులు అరెస్టు చేశారు. తాజాగా ఈ కేసులో నిందితులైన ఏసుభక్త నగర్ రెండో లైనుకు చెందిన కోలా దిలీప్, కేవీపీ కాలనీలోని దివ్యాంగుల కాలనీ 2/3కి చెందిన షేక్ నాగుల్ మీరా అలియాస్ నాగూర్, ప్రధాన నిందితుడు కొండయ్య భార్య శ్రీలక్ష్మిలను అరెస్టు చేసారు. నగరంపాలెం పోలీస్‌స్టేషన్లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్, ఇన్‌చార్జి సీఐ ఆరోగ్యరాజు నిందితులను మీడియా ఎదుట హాజరుపరచి వివరాలు వెల్లడించారు.



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్

ఉత్సాహభరితంగా నమో యువ రన్



నమో యువరన్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు, స్థానికులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): దేశాన్ని డ్రగ్స్ రహితంగా చేయాలనే సంకల్పంతో నగరంలో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నమో యువ రన్ ఉత్సాహభరితంగా సాగింది. స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి లక్ష్మీపురం మదర్ థెరీస్సా విగ్రహం వరకు జరిగిన రన్‌లో యువత, స్థానికులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తొలుత ఈ రన్‌ను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్రా శివన్నారాయణ, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ జన్మదిన పక్షోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు మైలా హరికృష్ణ, యశ్వంత్, కౌశిక్, చిలకా కోటయ్య, గోపి, సాయి, ఈశ్వర్ గౌడ్, దర్శనపు శ్రీనివాస్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గురజాడ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

● జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు



గురజాడకు నివాళులర్పిస్తున్న పాశం రామారావు, ప్రజా సంఘాల నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మహాకవి గురజాడ అప్పారావు సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్ర కార్యాలయంలో ఆదివారం జయంతి సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ తత్వాలకు వ్యతిరేకంగా, మహిళల అభ్యున్నతి కోసం గురజాడ కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సుభాని, వై.నేతాజీ, పద్మ, బి.లక్ష్మణరావు, వై.కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

● బ్రాడీపేట, యూటీఎఫ్ కార్యాలయంలో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం పద్య పఠన పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ జాషువా ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు పి.రమణ, రూథర్‌పాల్, షేక్ సమీర్, కిరణ సౌమ్య, యశ్వంత్, సింధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వేణుగానం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పద్మావతి కల్యాణవేదికపై ఆదివారం స్వర తరంగిణి విద్యాలయం నిర్వహణలో వేణుగానం, గాత్ర కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ పాలకమండలి, సంస్థ వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మారెళ్ళ వామనకుమార్ పలు కీర్తనలను వేణుగానం చక్కగా పలికించి ఆహుతులను ఆకట్టుకున్నారు.



విజయవాడలో ట్రాఫిక్ మళ్లింపులు

శరన్నవరాత్రులు ముగిసే వరకు అమలు

విజయవాడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై సోమవారం నుంచి ప్రారంభమయ్యే దసరా శరన్నవరాత్రి మహోత్సవాల కారణంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపులు విధించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విజయవాడ మీదుగా రాకపోకలు సాగించే భారీ వాహనాలను దారి మళ్లిస్తున్నట్టు పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు.

- హైదరాబాద్-విజయవాడ-హైదరాబాద్-విశాఖపట్నం మార్గంలో రాకపోకలు సాగించే భారీ వాహనాలు నల్లకుంట వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి చిన్నఅవుటపల్లి వద్ద దిగి హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్లాలి. విశాఖ నుంచి వాహనాలు చిన్నఅవుటపల్లి వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి నల్లకుంట వద్ద దిగి హైదరాబాద్ మార్గంలోకి వెళ్లాలి.
- హైదరాబాద్ - మచిలీపట్నం-హైదరాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు నల్లకుంట వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కి చిన్నఅవుటపల్లి వద్ద దిగాలి. కేసరపల్లి మీదుగా మచిలీపట్నం చేరుకోవాలి. ఇటు నుంచి వెళ్లే వాహనాలు కేసరపల్లి వద్ద నుంచి చిన్నఅవుటపల్లి వద్ద పశ్చిమ బైపాస్ ఎక్కాలి.
- హైదరాబాద్-చెన్నై-హైదరాబాద్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు నార్కట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల మీదుగా గుంటూరు చేరుకుని అక్కడి నుంచి చెన్నై వెళ్లాలి. చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాలి.
- చెన్నై-విశాఖపట్నం-చెన్నై మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలు ఒంగోలు, త్రోవగుంట, చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ బైపాస్ మీదుగా వెళ్లాలి. విశాఖ నుంచి చెన్నై వెళ్లే వాహనాలు కూడా ఇదే మార్గంలో ప్రయాణించాలి.

ఇంద్రకీలాద్రికి దసరా శోభ

నేటి నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు

- ఈఏడాది 20 లక్షలమంది భక్తులు వస్తారని అంచనా
- 29న దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు

విజయవాడ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. సోమవారం తెల్లవారుజాము నుంచి అమ్మవారికి స్నపనాది క్రతువు నిర్వహిస్తారు. తొలిరోజు అమ్మవారు శ్రీబాలాత్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిస్తారు. ఉదయం 8-8.30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ ఏడాది దేశం నలుమూలల నుంచి ఉత్సవాలకు 20 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేశారు. ప్రొటోకాల్ జాబితాలో ఉన్న వీఐపీల కోసం స్లాట్ విధానాన్ని తీసుకొచ్చారు. ఉదయం 7-9, మధ్యాహ్నం 3-5 గంటల వరకు కల్పిస్తారు. ఈ ఏడాది భక్తుల కోసం 20 లక్షల లడ్డూలను సిద్ధం చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల కారణంగా ఇంద్రకీలాద్రి విద్యుత్ వెలుగుల్లో దేదీప్యమానంగా వెలుగుతోంది. 29వ తేదీ మూలానక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో దర్శనమిస్తారు. ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

నేటి నుంచి శ్రీశైలంలో దసరా మహోత్సవాలు



శ్రీశైలం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా శ్రీశైల క్షేత్రంలో సోమవారం నుంచి దసరా మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అక్టోబరు 2వ తేదీ వరకు ఈ వేడుకలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు అమ్మవారి ఆలయ మండపంలో యాగశాల ప్రవేశం చేసి గణపతిపూజ, స్వస్తిపుణ్యాహవచనం, దీక్షా సంకల్పం, కంకణపూజ, కంకణధారణ తదితర పూజలు నిర్వహించనున్నారు. భ్రమరాంబికాదేవి అమ్మవారు సోమవారం శైలపుత్రి అలంకారంలో దర్శనమివ్వనున్నారు. స్వామి, అమ్మవార్లకు భృంగి వాహన సేవ నిర్వహించనున్నారు.

ఉత్తరాంధ్రకు వాయు'గండం'

- పిడుగులతో భారీ వర్షాలు పడతాయని హెచ్చరిక
- బెజవాడలో 13 సెంటీమీటర్ల వర్షం.. నేడు ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

విశాఖపట్నం/అమరావతి, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి):ఉత్తరాంధ్రకు వాయుగుండం పొంచి ఉంది. ఈ నెల 26న వాయవ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడనున్న వాయుగుండం 27న ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటనుంది. దీని ప్రభావం ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా ప్రాంతాలకు ఎక్కువగా ఉంటుందని, కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సోమవారం ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీంతో సోమ, మంగళవారాల్లో ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నెల 25న తూర్పుమధ్య, ఈశాన్య బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుంది. మూడు రోజుల వ్యవధిలో ఏర్పడనున్న రెండు అల్పపీడనాల ప్రభావంతో ఈనెల 24 నుంచి 27 వరకు కోస్తా, రాయలసీమలో అనేకచోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మరోవైపు, కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులు, ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. విజయవాడ సింగ్‌నగర్‌లో 13, చిత్తూరు జిల్లాలోని కాగితలో 8.3, ఏలూరు జిల్లా కాకర్లమూడిలో 8, ప్రకాశం జిల్లా సింగరాయకొండలో 6.9, చిత్తూరులోని యాదమర్రిలో 6.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు, ఒకట్రెండుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని నిపుణుడొకరు తెలిపారు.

అప్పన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



కప్పస్తంభం వద్ద జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్

సింహాచలం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సింహాచలంలోని వరాహలక్ష్మీనృసింహస్వామిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర నాథ్‌రాయ్ దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం ఈఓ వేంద్ర త్రినాథరావు అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. న్యాయమూర్తి కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని, బేడామండప ప్రదక్షిణ చేసిన అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు తరువాత పండితులు ఆశీర్వచనాలీయగా, ఈఓ శాలువతో సత్కరించి స్వామివారి ఫొటోను జ్ఞాపికగా అందజేశారు.

నేటి నుంచి విశాఖలో 28వ జాతీయ ఈ గవర్నెన్స్ కాన్ఫరెన్స్

- ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ అమలుతీరు బాగుంది
- కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి

విశాఖపట్నం, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): విశాఖ వేదికగా 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ కాన్ఫరెన్స్‌ను ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్టు కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల శాఖ కార్యదర్శి వి.శ్రీనివాస్ వెల్లడించారు. విశాఖలో ఆదివారం మాట్లాడుతూ.. వికసిత్ భారత్, సివిల్ సర్వీసెస్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో సదస్సు ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి జితేంద్రసింగ్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభిస్తారన్నారు. ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ అమలుతీరు బాగుందని, ప్రస్తు తం 738 రకాలు సేవలు అందిస్తున్నారని, దీనిని దేశంలోనే అత్యుత్తమ మోడల్‌గా అభివర్ణించారు. విశాఖ డిక్లరేషన్‌లో దీనిని భాగం చేసి దేశమంతా అమలు చేసేందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల నుంచి 200 మందికిపైగా ప్రతినిధులు సదస్సులో పాల్గొంటారన్నారు. అత్యుత్తమ కార్యక్రమాలు నిర్వహించిన వారికి ఈ గవర్నెన్స్- 2025 అవార్డులు అందిస్తామన్నారు.

కూటమి నేతలపై అనుచిత పోస్టులు

- వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త అరెస్టు



వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌తో అంజాద్ ఖాన్ (ఫైల్)

పుట్టపర్తిరూరల్, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్,మంత్రి నారా లోకేశ్‌పై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను శ్రీసత్యసాయి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం వెల్లడించారు. కదిరి పట్టణానికి చెంది న కౌలేపల్లి అంజాద్‌ఖాన్ అలియాస్ మెగా అంజాద్ వైసీపీ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తుండేవాడు. రెండ్రోజుల క్రితం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌పై అనుచిత పోస్టులు పెట్టడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు.

27లోపు డిమాండ్లు పరిష్కరించాలి

- లేదంటే పెన్షన్ పంపిణీని నిలిపేస్తాం
- ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ

పెనమలూరు, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఈనెల 27లోపు తమ డిమాండ్లను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్చలకు పిలవని పక్షంలో అక్టోబరు 1 నుంచి పెన్షన్ పంపిణీని నిలుపుదల చేసేందుకు వెనుకాడబోమని ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ హెచ్చరించింది. పోరంకిలో ఆదివారం జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బగ్గా జగదీష్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో కలెక్టర్లకు, ఇతర అధికారులకు జేఏసీ తరఫున నోటీసులు అందజేస్తామన్నా రు. 26, 27 తేదీల్లో ప్రభుత్వ అధికారులు నిర్వహిస్తున్న అఫిషియల్ వాట్సాప్ గ్రూపుల నుంచి ఉద్యోగులందరూ స్వచ్ఛందంగా వైదొలుగుతారన్నారు. 28న రాయలసీమ వేదికగా కర్నూలు జిల్లాలో ప్రాంతీయ సమావేశం ఏర్పాటుచేసి తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని తెలిపారు.

తిరుమలేశుడి బ్రహ్మోత్సవాలకు రేపు అంకురార్పణ

- ఎల్లుండి ధ్వజారోహణంతో ఉత్సవాలు ఆరంభం

తిరుమల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో శ్రీవేంకటేశ్వరుని సాలకట్ల బ్రహ్మోత్సవాలను ప్రారంభించడానికి మంగళవారం అంకురార్పణ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం ఆలయంలో సేనాధిపతిని అలంకరించి విశేష సమర్పణ గావిస్తారు. అనంతరం తిరుచ్చిపై ఆశీనులు చేస్తారు. రాత్రి ఏడు గంటలకు ఆలయం నుంచి బయల్దేరి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. తర్వాత ఆలయానికి చేరుకున్న అనంతరం రంగనాయకమండపంలో ఆస్థానం జరుగుతుంది. యాగశాలలో అర్చకస్వాములు ఆగమోక్తంగా కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ(బీజవాపం) కార్యక్రమం నిర్వహిస్తారు. 24వ తేదీన ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభవుతాయి.

తప్పుడు వార్తలను నమ్మకండి

- కపిలతీర్థంలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదు: టీటీడీ

తిరుమల, సెప్టెంబరు21(ఆంధ్రజ్యోతి): తిరుమలలో తొక్కిసలాట జరిగిందని, కపిలతీర్థంలో ఏర్పాట్లు చేయలేదని సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు వార్తలను భక్తులు నమ్మవద్దంటూ టీటీడీ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. 'మహాలయ అమావాస్య సందర్భంగా తిరుపతి కపిలతీర్థం ఆలయం బయట ప్రైవేట్ వ్యక్తులు పితృతర్పణాల కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ. ఈక్రమంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్‌ను టీటీడీ ఏర్పాటు చేసింది. రద్దీ నేపథ్యంలో భద్రతాపరంగా పటిష్ఠ చర్యలు తీసుకున్నాం. ఎస్పీ వాహనం, పోలీస్ వాహనం రావడంతో తొక్కిసలాట జరిగినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. తిరుమలకు ఏమాత్రం సంబంధం లేకపోయినా ఇక్కడ తొక్కిసలాట అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కొంతమంది టీటీడీని లక్ష్యం చేసుకుని దుష్ప్రచారం చేయడం సరికాదు. టీటీడీ ప్రతిష్ఠను పలుచన చేయడాలని చూడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం. ఇలాంటి వార్తలను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. టీటీడీపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం' అంటూ టీటీడీ తన సోషల్ మీడియా ద్వారా పేర్కొంది.

విజ్ఞాన్ వర్సిటీలో 62వ జాతీయ చెస్ చాంపియన్ షిప్ పోటీలు



పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ లావు రత్తయ్య తదితరులు

గుంటూరు విద్య, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్ మాట్లాడుతూ ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ సహకారంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశ్వనాథన్ ఆనంద్, హరికృష్ణ, హంపి, హరిదానన్, ప్రగ్నానంద లాంటి ప్రతిభావంతులు దేశానికి ఎనలేని కీర్తి తెచ్చారని అశోక్ కొనియాడారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మొదటగా ఒక ఎత్తు వేసి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలిండియా చెస్ ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ లాల్‌త మునా, చీఫ్ ఆర్బిటర్ అనంత రామన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.సురేష్, చీఫ్ అడ్వయిజర్ కేవీవీ శర్మ, సెక్రటరీ కే.జగదీష్, గుంటూరు చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ రవీంద్ర రాజు, దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన ఆటగాళ్లు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్యలంక సముద్రతీరంలో స్నానాలు ఆచరిస్తున్న పర్యాటకులు, భక్తులు

సహజసిద్ధ అందాల నెలవంక సూర్యలంక

- బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబవుతున్న తీరం
- మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే..పర్యాటకం పరుగులు
- బీచ్ క్రీడలు, వినోదాన్ని విస్తరిస్తే..ఆంధ్ర గోవానే..
- పర్యాటక అభివృద్ధికి ఎన్నో వసతులిచ్చిన ప్రకృతి..

బాపట్ల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఎగసి పడే సముద్రపు అలల ఘోషను వింటూ.. ఇసుక తిన్నెలపై గెంతులేయడానికి వయస్సుతో సంబంధం లేకుండా అందరూ ఇష్టపడుతారు. స్వచ్ఛమైన సముద్రపు గాలిని శ్వాసిస్తూ.. తీరం వెంబడి షికారు కొట్టే అనుభవం ఎంతో మధురమైంది. ఆరోగ్యం దృష్ట్యా ఎంతో ప్రాధాన్యం ఉంది. దీంతో తీరం అందాలను ఆస్వాదించేందుకు.. ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతారు. ఆధునిక యుగంలో బీచ్ టూరిజం దినదినాభివృద్ధి చెందుతోంది. మహా నగరాల్లో వాయు, శబ్ద కాలుష్యానికి దూరంగా విశ్రాంతి సమయాన్ని సముద్ర తీరాన గడపాలనే ఉబలాటం ప్రజల్లో పెరిగింది.

రాష్ట్రంలో బీచ్ టూరిజం

రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రాంతాల్లో బీచ్ టూరిజం అభివృద్ధి చెందుతోంది. బారువ, కళింగపట్నం, భీమునిపట్నం, రుషికొండ, విశాఖ, గంగవరం, అల్లవరం, మంగినపూడి, సూర్యలంక, ఓడరేవు, కొత్తపట్నం, మైపాడు వంటి ప్రాంతాలు బీచ్ టూరిజానికి ప్రసిద్ధికెక్కాయి.





ఇసుక తెన్నుల్లో పర్యాటకుల సందడి



అందాల లంక..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం సూర్యలంక బీచ్. ఇది గుంటూరు జిల్లా కేంద్రానికి 48 కిలోమీటర్లు. బాపట్ల జిల్లా కేంద్రం, పట్టణం నుంచి 8కిలోమీటర్ల దూరంలో ఉంది. బాపట్ల వరకు రైలు సదుపాయం ఉంది. వంద కిలోమీటర్ల దూరంలో గన్నవరం విమానాశ్రయం అందుబాటులో ఉంది. సూర్యలంక తీరంలో బంగాళాఖాతం అర్ధచంద్రాకారంలో ఆకర్షిస్తుంది. ఇక్కడి పరిసరాలు పర్యాటకులకు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని, కలుగజేస్తాయి. పర్యాటకులు సముద్రస్నానానికి ఇష్టపడుతారు. సూర్యలంక తీర ప్రాంతం విశాలంగా, అందంగా, పరిశుభ్రంగా ఉంటుంది.

పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సౌకర్యాలు

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ సందర్శకుల సౌకర్యం కోసం హరితా బీచ్ రిసార్ట్స్‌ను ఏర్పాటు చేసింది. ఇక్కడ 30కాటేజీలు ఉన్నాయి. ఈ కాటేజీలో ఉన్నవారికి రాత్రిపూట సముద్రపు అలల హోరు, మేను తాకే చల్లని గాలి.. వింత అనుభూతినిస్తాయి. ఇక్కడ సందర్శకులకు రెస్టారెంట్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. అల్పాహారం, శాఖాహారం, మాంసాహారం ఈ రెస్టారెంట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పర్యాటకుల కోసం జిమ్, మసాజ్ సెంటర్‌లు ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది.

బీచ్ క్రీడలకు అనుకూలం

బీచ్ వాలీబాల్ లాంటి క్రీడలకు సూర్యలంక సముద్ర తీరం అనువుగా ఉంటుంది. సముద్రంలో చేపలు పట్టేందుకు మత్స్యకారులు పడవలపై వెళ్లడం, రావడం వంటి దృశ్యాలు కంటికి ఎంతో విందుగా ఉంటాయి. సూర్యలంకలో సూర్యోదయం దృశ్యం పర్యాటకులకు మరువలేని అనుభూతినిస్తుంది. శని, ఆదివారాలలో బీచ్ రిసార్ట్స్ పర్యాటకులతో సందడిగా ఉంటుంది. వాటర్ స్కూటరింగ్, సర్ఫింగ్‌కు ఇక్కడ సౌకర్యాలు కల్పిస్తే.. సూర్యలంక బీచ్ ఎక్కువ సంఖ్యలో సందర్శకులను ఆకర్షించగలదు. తాగునీరు, విద్యుత్, మురుగునీటి పారుదల, పరిశుభ్రత వంటి మౌలిక సదుపాయాలతో పాటు.. టెలిఫోన్ వంటి కమ్యూనికేషన్ సౌకర్యాలు సూర్యలంకలో అందుబాటులో ఉన్నాయి. ఇండోర్‌గేమ్స్, ఎంటర్‌టైన్‌మెంట్, బార్, యోగా, ఆయుర్వేదిక్ నేచరోపతి సూర్యలంకలో ఏర్పాటు చేయగలిగితే ఆంధ్రా గోవా కావడంలో ఎటువంటి సందేహం లేదు.

బీచ్ ఫెస్టివల్‌కు ముస్తాబు

ఇంతటి ప్రాముఖ్యత కలిగిన సూర్యలంక సముద్రతీరంలో ప్రపంచపర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 26, 27, 28 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పర్యవేక్షణలో అధికారులు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సారథ్యంలో కూటమి శ్రేణులు ఏర్పాట్లను నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

సజావుగా ఏఎన్‌యూ దూరవిద్య

ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్షలు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కో-ఆర్డినేటర్ వి.వెంకటేశ్వర్లు

ఏఎన్‌యూ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఏఎన్‌యూ దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2025-26 ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి పరీక్షలను సజావుగా నిర్వహించామని పరీక్షల కో-ఆర్డినేటర్ ఆచార్య దిట్టకవి రామచంద్రన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం 10 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరిగినట్లు ఆయన తెలిపారు. మొత్తం 720 మంది దరఖాస్తు చేసుకోగా 522 మంది హాజరయ్యారని, అందులో ఎంబీఏకు 449 మంది, ఎంసీఏకు 73 మంది పరీక్ష రాశారని వివరించారు. ఎంబీఏలో ఇప్పటికే ఉన్న స్పెషలైజేషన్‌తో పాటు నూతనంగా ఫైనాన్స్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కోర్సులను ప్రవేశపెట్టాలని విద్యార్థులు కోరినట్లు తెలిపారు. వర్సిటీలోని పరీక్ష కేంద్రాన్ని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు, రామచంద్రన్ సందర్శించారు. పరీక్షల ప్రత్యేక పరిశీలకులుగా డాక్టర్ కె. శశిధర్, డాక్టర్ ఎన్.బాబు వ్యవహరించారు. ఫలితాలు సోమవారం సాయంత్రం విడుదల కానున్నాయని తెలిపారు.

భూములిచ్చిన రైతుల..

హక్కులను అధికారులు కాలరాస్తున్నారు



రైతుల సమస్యలు నోట్ చేసుకుంటున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తుళ్లూరు, సెప్టెంబరు21 (ఆంధ్రజ్యోతి): రాజధానికి భూములిచ్చిన రైతుల హక్కులను అధికారులు కాలరాస్తున్నారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ముందు అసైన్డ్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చెప్పులు అరిగేలా తిరుగుతున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదని మండిపడ్డారు. సీఆర్డీఏ అవినీతిమయం అయిపోయిందని ఆరోపించారు. ప్రక్షాళన చేయకపోతే తాము నష్టపోతామని ఎమ్మెల్యేకి స్పష్టం చేశారు. అసైన్డ్ రైతుల సమస్యలు చెప్పాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆదివారం రాయపూడి జిల్లా పరిషత్ పాఠశాలలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పలు రాజధాని గ్రామాలకు చెందిన అసైన్డ్ రైతులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. వెంకటపాలెం రెవెన్యూలో 62 సెంట్ల ప్లాట్లు ఉమ్మడి మీద ఉంటే.. లంచం తీసుకొని ఒక్కరికే..అది కూడా కోర్టులో ఉన్నా.. డిప్యూటీ కలెక్టర్ రిజిస్ట్రేషన్ చేశారని కురగల్లుకు చెందిన నాగేశ్వరావు సమావేశంలో ఎమ్మెల్యేకి తెలిపారు. సిట్ కేసులున్నాయని కౌలు ఇవ్వడం లేదని, ల్యాండు పూలింగ్‌కి ఇచ్చినా ఇంకా రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదని ఉద్దండ్రాయునిపాలెం, తాళ్లాయపాలెం లంకకు చెందిన అసైన్డ్ రైతులు గోడు వెల్లబోసకున్నారు. 60 సెంట్లు తమ అసైన్డ్ భూమి 1, 4, 5, కేటగిరిలో ఉందని ప్లాట్లు కేటాయించలేదని ఉద్దండ్రాయునిపాలేనికి చెందిన పులి ప్రభాకరరావు చెప్పుకొచ్చారు. దేవదాయ భూములలో ప్లాట్లు వచ్చాయని..మార్చమంటే ఇదిగో అదిగో అంటూ తిప్పుతున్నారని.. ఆన్‌లైన్‌లో ఎక్కలేదు ప్లాట్లు కేటాయించలేమంటున్నారని.. ఇలా లంచాల కోసం అనేక రకాల సమస్యలు అధికారులు పరిష్కరించడం లేదని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు నివేదించారు. రాజధాని గ్రామాల్లో తాగు నీరు, ఇతర మౌలిక వసతులు సరిగా లేవని సమావేశంలో రైతులు ఎమ్మెల్యేకి తెలిపారు. అసైన్డ్ రైతుల సమస్యలన్నిటిని ఎమ్మెల్యే నోట్ చేసుకున్నారు. పరిష్కారానికి నడుం బిగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. రాజధాని గ్రామాలలో మౌలిక వసతుల కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని.. రెండు మూడు నెలల్లో పనులు మొదలు పెడతారని తెలిపారు. అప్పటి దాక ఓర్పు పట్టాలని సూచించారు. సమస్యలుంటే నేరుగా తనను కలవాలని సూచించారు. అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. ఎన్ -12 రోడ్డు కింద పోయే బాధితులకు మెరుగైన ప్యాకేజీ కోసం జీఓ జారీ చేయటం జరిగిందని.. అందులో ఏదైనా అన్యాయం జరిగితే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికారులు వైఫల్యం చెందారని, రాజధాని రైతుల విషయంలో తప్పు చేస్తే ఇంటికి పంపుతామని ఎమ్మెల్యే హెచ్చరించారు. తన దగ్గరా పరిష్కారం కాని సమస్యలుంటే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఇక్కడ సమస్యలపై అవగాహన ఉన్న, గతంలో పని చేసిన అధికారులను మళ్లీ సీఆర్డీఏలో నియమిస్తే సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యే అవకాశం ఉండవచ్చని కొంత మంది రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

పని గంటలు పెంచే విధానాన్ని మానుకోవాలి: ఏపీటీఎఫ్

తెనాలి అర్బన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కార్మికులు, పెన్షనర్లు పోరాడి సాధించుకున్న పని గంటల విధానాన్ని పెంచే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి పి.పాండురంగా ప్రసాదరావు డిమాండ్ చేశారు. గంగానమ్మపేటలోని సంఘ జోన్ కార్యాలయంలో జోన్ కన్వీనర్ పుట్టా జనార్ధనరావు అధ్యక్షతన ఆదివారం ప్రభుత్వ విధానాలపై ఆందోళన చేశారు. పని గంటలు పెంచి శ్రమను దోచుకుంటున్న యజమానులు కార్మికులకు లాభాల్లో కనీస వాటాను కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు మాట్లాడుతూ, ఎంతో నమ్మకంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే 15 నెలలు గడుస్తున్నా ఒక్క బకాయి కూడా చెల్లించలేదన్నారు. మధ్యంతర భృతి ప్రకటించి పీఆర్సీ కమిషన్ వేయాలని, డీఏ విడుదల చేయాలని కోరారు. ఈ ఆందోళనలో మహ్మద్ ఖలీద్, లక్ష్మణకుమార్, శివరామకృష్ణ, వెంకటేశ్వరరావు, యోహాను, లక్ష్మయ్య పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఉపాధ్యాయులు

యువ రైతులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

● పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల

చేబ్రోలు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): యువ రైతులు సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ముందుకు రావాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామంలో ఉన్న ఆంజనేయ కిసాన్ డ్రోన్ గ్రూప్ వారికి వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా సుమారు రూ. 9.8 లక్షల విలువైన డ్రోన్లను ఆదివారం ఎమ్మెల్యే నరేంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 800 గ్రామస్థాయి కిసాన్ సమ్మెక్యలను ఏర్పాటు చేసి రైతులకు డ్రోన్లు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. అనంతరం వ్యవసాయాధికారి ప్రియదర్శిని మాట్లాడుతూ, వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి, అధిక దిగుబడులు కోసం వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా డ్రోన్లు అందిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.9.8 లక్షలు విలువైన డ్రోన్లను పొందేందుకు రైతు వాటాగా రూ.2లక్షలు చెల్లిస్తే, రూ. 7.8 లక్షలు ప్రభుత్వం సబ్సిడీ కింద అందజేస్తుందని ప్రియదర్శిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైలా వెంకటరామరాజు, పార్టీ నాయకులు, గ్రూపు రైతులు పాల్గొన్నారు.



అంజనేయ కిసాన్ డ్రోన్ గ్రూప్ వారికి కిసాన్ డ్రోన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

కాచి చల్లార్చిన నీటినే తాగాలి

● మునిసిపల్ కమిషనర్ రమేశ్ బాబు



రమేశ్‌బాబు

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు మంచినీటిని కాచి చల్లార్చి తాగాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేశ్ బాబు సూచించారు. జిల్లాలో డయేరియా ఎక్కువగా వ్యాపిస్తున్నందున ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. అందరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని, తాగునీటి సరఫరాలో ఇబ్బందులుంటే తక్షణమే సమాచారం అందించాలని సూచించారు. తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తాగునీటి విషయంలో ఫిర్యాదులు ఉంటే 08643- 247737 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

నందివెలుగులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తెనాలి క్రైం, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): నందివెలుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 1996-97 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న 59 మంది పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల రోజులు గుర్తు చేసుకుని ఆలనాటి సంగతులను మనసారా తలుచుకున్నారు. కుటుంబ బాధ్యతలు, పిల్లల బాగోగులు వంటి కుశల ప్రశ్నలతో పాటు బడిలో తాము చేసిన సరదా పనులను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఆనాడు విద్యాబోధనలు చేసిన గురువులు గోపాలకృష్ణ, రామమోహనరావు, నాగేంద్రయ్య దంపతులు, సుబ్బారావు దంపతులు, వెంకయ్య మాస్టర్, అబ్దుల్ సలాం మాస్టర్‌ను ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత పాఠశాల హెడ్‌మాస్టర్ శివపార్వతి పూర్వ విద్యార్థులను అభినందించారు. గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల పవన్, మేము సైతం ఆర్గనైజర్లు కార్యక్రమ నిర్వహణలో పాలు పంచుకున్నారు.



సమావేశమైన పూర్వ విద్యార్థులు

వెస్ట్‌బెర్రి పాఠశాలకు టైమ్స్ బిజినెస్ అవార్డు



అవార్డు అందుకుంటున్న ప్రిన్సిపల్ సుబ్రమణ్యం

తెనాలి అర్బన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): బుర్రిపాలెం రోడ్డులోని వెస్ట్‌బెర్రి పాఠశాలకు టైమ్స్ బిజినెస్ అవార్డు లభించింది. టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూపు ఈ పాఠశాల విద్యా బోధనను పరిశీలించి స్కూల్ ఇంపార్టింగ్ చైల్డ్ సెంట్రి ఇన్నోవేటివ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ విభాగంలో ఈ అవార్డుకు ఎంపిక చేసింది. విజయవాడలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా వెస్ట్‌బెర్రి పాఠశాల ప్రిన్సిపాల్ టీవీ సుబ్రమణ్యం, ఏవో విజయకుమార్, రవిచంద్ర అవార్డును అందుకున్నారు. పాఠశాల యాజమాన్యాన్ని పలువురు తల్లిదండ్రులు అభినందించారు.

రాహు కేతు పూజలకు పోటెత్తిన భక్తులు

పెదకాకాని, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన రాహు కేతు పూజలకు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఆదివారం అమావాస్య కావటంతో రాహు కేతు పూజలు జరిపించుకునేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన పూజల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.



రాహు కేతు పూజలు జరిపించుకుంటున్న భక్తులు

సొసైటీల పాలకవర్గాలు రైతుల కోసం పని చేయాలి

● పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల

పొన్నూరుటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): రైతులకు అవసరమైన అన్ని సేవలు అందించేలా సొసైటీలు పాలకవర్గాలు పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి డీవీసీ కల్యాణ మండపంలో ఆదివారం నియోజకవర్గ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల నూతన పాలకవర్గాల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైసీపీ పాలనలో సహకార సంఘాలను దోపిడీ కేంద్రాలుగా మార్చారని దుయ్యబట్టారు. గత పాలకులు యూరియాను నల్ల బజారులో అమ్ముకొని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం యూరియాను సొసైటీల ద్వారా ప్రతి రైతుకు అందించేలా పాలకవర్గాల అధికారులు పనిచేస్తున్నారని కొనియాడారు. జిల్లాలో జీడీసీసీ బ్యాంకు పరిధిలో గతంలో అనేక అవకతవకలు జరిగాయని, కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతు రుణాలను బినామీ పేర్లతో పొంది సొసైటీలు దెబ్బతీసే కుట్ర జరిగిందని, అలాగే గోదాముల నిర్మాణం పేరుతో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. రైతులకు అందుబాటులో లేకుండా జరిపిన ఈ గోదాముల నిర్మాణంపై విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు. సభ్యత్వాల పేరుతో రైతుల్లో కాని వారిని సొసైటీల సభ్యులుగా చేర్చారని, అనేక రకాలుగా జరిగిన ఈ అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం నియమితులైన పాలకవర్గాలు రైతు సేవలో ఉండాలని, గత ప్రభుత్వ అవినీతి అక్రమాలను బయటపెట్టేలా పనిచేయాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సూచించారు. ఈ సమావేశంలో జనసేన సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు కూటమి పార్టీల నాయకులు సొసైటీల అధ్యక్షులు నల్లమోతు రాధాకృష్ణ(నిడుబ్రోలు), గూడూరు శేషగిరిరావు (మునిపల్లె), గంధం సురేంద్ర (తాడిపర్రు), వల్లభనేని వెంకరత్నం (చింతలపూడి), దొప్పలపూడి సాంబశివరావు (దోప్పలపూడి), బోడపాటి శ్రీనివాస (పెదపాలెం), తాడిశెట్టి ఏడుకొండలు (ఉప్పరపాలెం), షేక్ రియాజ్ (వేజెండ్ల), ఎం సుబ్బారావు (ఉప్పలపాడు), జాలాది బ్రహ్మయ్య (తక్కెళ్ళపాడు), విన్నకోట రామారావు (కొప్పురావూరు), మాకిరెడ్డి జయరామిరెడ్డి (పెదకాకాని), తదితరులతో పాటు పాలకవర్గ సభ్యులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్



బోసురోడ్డులోని శ్రీవాసవీ ఆలయం



దేవీచౌక్‌లో దేవినవరాత్రి ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

● ఆలయాల్లో భారీ ఏర్పాట్లు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం పలు ఆలయాలను ఘనంగా ముస్తాబు చేశారు. చలువ పందిళ్లు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. బోసురోడ్డులోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం, దేవీచౌక్‌లోని శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, మారీసుపేటలోని శ్రీచంద్రమౌళేశ్వరస్వామి ఆలయం, శివాజీచౌక్‌లోని శ్రీకాళీమాత ఆలయం, గంగానమ్మపేటలోని శ్రీ పర్వత వర్ధిని రామేశ్వర స్వామి ఆలయం, బాలత్రిపురసుందరి దేవి ఆలయంలో, గంగానమ్మ ఆలయంలో, చినరావూరు సోమేశ్వరాలయంలో, రామలింగేశ్వరపేట రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు రూరల్ మండలంలోని పలు శివాలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



పొన్నూరులో అమ్మవారి విగ్రహాలను తీర్చిదిద్దుతున్న కళాకారుడు

● పొన్నూరుటౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దసరా శరన్నవరాత్రి మహోత్సవాల కోసం పొన్నూరు పట్టణంతో పాటు మండలంలోని అమ్మవారి దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. పొన్నూరు పట్టణంలోని జీబీసీ రోడ్డులో ఉన్న శ్రీ కనకదుర్గ భవాని ఆలయంలో నవరాత్రి ఉత్సవాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సహస్రలింగేశ్వర స్వామి ఆలయంలోని పార్వతి అమ్మవారి ఆలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ తోటమ్మ తల్లి ఆలయం, నిడుబ్రోలు రాజరాజేశ్వరి దేవి, చింతలపూడి భ్రమరాంబా దేవీ ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారు తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో భక్తులను కనువిందు చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే పలు గ్రామాలలో నవరాత్రి మండపాలను ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సిద్ధం చేశారు.

● పెదకాకాని, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో నేటి నుంచి దసరా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజూ శ్రీ భ్రమరాంబదేవి నవదుర్గ అలంకారంలో దర్శనమిస్తారని అలాగే ప్రతి రోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ఉత్సవాల మొదటి రోజు అయిన సోమవారం శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీ బాలా త్రిపురసుందరీ దేవిగా భక్తులను దర్శనమిస్తారని ఆలయ ఉప కమిషనర్ తెలిపారు.

● కొల్లిపర, సెప్టెంబరు 21 : మండలంలో సోమవారం నుంచి దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని శివాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి సుందరంగా తీర్చిదిద్దారు. మండల పరిధిలోని తూములూరు, మున్నంగి, దావులూరు తదితర గ్రామాల్లోని శివాలయాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరునున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారికి కుంకుమార్చన, సప్తశతి పారాయణం వంటి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.



తూములూరులో దసరా ఉత్సవాల సందర్భంగా విద్యుద్దీపాలతో అలంకరించిన శివాలయం

పార్క్ జిమ్‌లోకి వర్షపు నీరు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 21 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని రజక చెరువు ఐలమ్మ పార్కులో ఏర్పాటు చేసిన జిమ్‌లో వర్షపు నీరు కారుతోంది. పార్కులో వాకింగ్ ట్రాక్‌తో పాటు వ్యాయామం చేసుకునేందుకు జిమ్‌ను ఏర్పాటు చేశారు. పలు రకాల పరికరాలను ఏర్పాటు చేసి రేకుల షెడ్డు నిర్మించారు. రేకుల షెడ్డు దెబ్బతిని వర్షపు నీరు పడుతుండటంతో వ్యాయామం చేసుకునేందుకు వీలు లేకుండా పోయింది. వానలు పడే సమయంలో వాకింగ్‌కు ఎటూ వీలు పడదు కనీసం జిమ్‌లో అయిన వ్యాయామం చేద్దామనుకునే వారికి ఇది నిరాశ మిగిల్చింది. అదేవిధంగా పట్టణంలో పలు పార్కుల్లోని వాకింగ్ ట్రాక్‌లలో వర్షపు నీరు నిలబడుతోంది. కొన్ని చోట్ల టైల్స్ దెబ్బతినడం, గుంతలు ఏర్పడటం వల్ల వాకింగ్ చేసే వారికి అసౌకర్యంగా ఉంటోంది. మునిసిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పార్క్ సందర్శకులు కోరుతున్నారు.



పార్క్ జిమ్‌లో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు నుంచి లీకవుతున్న వర్షపు నీరు

అథ్లెటిక్ రాష్ట్ర పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఈనెల 26 నుంచి 29 వరకు జరిగే ఏపీ స్టేట్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనే అం డర్-18, 20 బాల, బాలికల జిల్లా జట్టును ఎంపిక చేసినట్టు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపా రు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26న అల్లూరి సీతారామరాజు స్టేడి యంలో తమ వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డుతో గుంటూరు జట్టు కోచ్ రవికి రిపోర్టు చేయాలని సూచించారు.

మండలంలో భారీ వర్షం

● పల్లపు ప్రాంతాలు జలమయం

కొల్లిపర, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివారం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మండల కేంద్రం కొల్లిపరలో ప్రధాన రహదారులు నీటితో నిండిపోగా డ్రెయిన్లు పొంగి ప్రవహించాయి. మురుగునీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బంది పడ్డారు. అలాగే తూములూరు, చివలూరు, జెముడుబాడు, దావులూరిపాలెం, చక్రాయపాలెం తదితర గ్రామాల్లో ప్రధాన రహదారులు వర్షపు నీటితో నిండిపోయాయి.



కొల్లిపరలో వర్షానికి జలమయమైన మెయిన్ రోడ్డు

కృష్ణానదిలో కొనసాగుతున్న వరద ఉధృతి

కొల్లిపర, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజీ నుంచి భారీగా వరద నీటిని సోమవారం కృష్ణానది దిగువకు విడుదల చేయడంతో కృష్ణానది గ్రామాల సమీపంలో వరద ఉధృతి కొనసాగుతోంది. రేవుల్లోకి ఎవరూ వెళ్ళ వద్దని తహసీల్దార్ సిద్దార్థ హెచ్చరికలు జారీ చేశారు. మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం కొల్లిపర, బొమ్మువానిపాలెం, అన్నవరం గ్రామాల్లోని రేవులను రెవెన్యూ, పోలీసు అధికారులు సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. వరద ఉధృతి కొనసాగుతుండడంతో కృష్ణానదిలోకి ఎవరూ వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు.



అన్నవరంలో లంక గ్రామాల నుంచి పడవలో వస్తున్న రైతులు

స్వాతంత్ర్య సమరయోధుల సేవలను మరువొద్దు

● పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

చేబ్రోలు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల సేవలను ప్రజలు మరువకూడదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు. ఆదివారం ఆమె చేబ్రోలు మండలంలోని శలపాడులో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న విగ్రహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. గౌతు లచ్చన్న సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పేదవర్గాల ఉన్నతి కోసం కృషి చేశారని ఎమ్మెల్యే శిరీష కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష, గ్రామ సభ్యులు భద్రాచలం తదితరులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీష

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● తహసీల్దార్ శ్రీనివాసశర్మ

చేబ్రోలు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల తహసీల్దార్ శ్రీనివాసశర్మ అన్నారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన చర్యలు గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ రెవెన్యూ, ఆరోగ్య, పంచాయతీశాఖల అధికారులు ఆదివారం చేబ్రోలు, కొత్తరెడ్డిపాలెం గ్రామాల్లో కాలినడకన పర్యటించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 24 గంటలు ప్రభుత్వ వైద్యారోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, ప్రజలు ఆర్‌ఎంపీల దగ్గరకు వెళ్లవలసిన అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో టి. ఊహారాణి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, ఎం రవిశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ పి.శ్రీనివాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఊర్మిళ, డాక్టర్ శైలజ, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, స్వచ్ఛభారత్ మిషన్ మండల కో-ఆర్డినేటర్ జి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా ఇంటింటి ప్రచారం చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసశర్మ, సిబ్బంది

మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే ప్రభుత్వ లక్ష్యం

● పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల


పొన్నూరుటౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్ది వారి ఆర్థిక అభివృద్ధికి పాటుపడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు, నండూరు గ్రామాల్లో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలను ఎలా సద్వినియోగం చేసుకుంటున్నారని అడిగి తెలుసుకున్నారు. రుణాలు పొందిన మహిళలు తాము గృహాల్లో ఆహార పదార్థాల తయారీ, కొవ్వొత్తుల తయారీ వంటి కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని ఆర్థిక ప్రయోజనాలు పొందుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పాటుపడుతున్నట్లు చెప్పారు. పచ్చలతాడిపర్రు గ్రామంలో 65 సంఘాల ద్వారా 650 మంది మహిళలను ఆర్థికంగా పరిపుష్టి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మహిళలు కూడా తీసుకున్న రుణాలను తమ కుటుంబ ఆర్థిక అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పచ్చలతాడిపర్రు గ్రామంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

జగనన్న కాలనీ సమస్యలు పరిష్కరించకపోతే ప్రత్యక్ష పోరే : సీపీఎం

చేబ్రోలు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలెం దగ్గర ఉన్న జగనన్న కాలనీలోని ప్రజలు పడుతున్న బాధలను ఇంటింటికీ తిరిగి అడిగి తెలుసుకున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. గత ప్రభుత్వం 540 మందికి ఇళ్లపట్టాలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ రోడ్లు, కాలువలు వేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం, చేబ్రోలు పంచాయతీ అధికారులు కాలనీలోని సౌకర్యాలను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీలో 7 బోర్లు మాత్రమే ఉండటంతో నీటి పంపిణీ సక్రమంగా లేదని అన్నారు. సౌకర్యాలు లేక ప్రజలు ఇక్కడ నివాసం ఉండడంలేదని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ, నాయకులు హనుమంతరావు, మస్తాన్‌వలి, తులసి పాల్గొన్నారు.



కాలనీవాసులతో సీపీఎం జిల్లా కార్యదర్శి నేతాజీ

ఆకట్టుకున్న వేణుగానం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయం పద్మావతి కల్యాణవేదికపై ఆదివారం స్వర తరంగిణి విద్యాలయం నిర్వహణలో వేణుగానం, గాత్ర కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ పాలకమండలి, సంస్థ వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

ప్రజాస్వామ్యాన్ని అవమానించేలా జగన్ వ్యాఖ్యలు: కొల్లా

కాకుమాను, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానించేలా ఉన్నాయని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి ఆదివారం పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శాసనసభకు వెళ్తామంటే మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి వెళ్లండని చెప్పడం ఆయన అహంకార ధోరణికి నిదర్శమని విమర్శించారు. ప్రతిపక్ష హోదా అధికార పక్షం ఇచ్చేది కాదని, ప్రజలు ఇవ్వాలన్నారు.



చెక్కును అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ కిరణ్‌చంద్ తదితరులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మంగళగిరి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): పెదవడ్లపూడి గ్రామానికి చెందిన ఇద్దరికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను స్థానిక టీడీపీ నేతలు ఆదివారం అందజేశారు. గ్రామానికి చెందిన కఠారి బాలస్వామికి రూ.50,978, ఏళ్ల రమాదేవికి రూ.62,038ల చొప్పున నిధులు మంజూరయ్యాయి. స్థానిక నేతలు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కుటుంబసభ్యులకు చెక్కులను అందించారు. కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు యేళ్ల శివరామయ్య, నేతలు మాదల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

● మంగళగిరి: కాజా గ్రామానికి చెందిన బొబ్బా సత్యవేణి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,60,000 మంజూరు కాగా, సదరు చెక్కును స్థానిక నేతలు ఆదివారం బాధితురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పల్లబోతుల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గాదె పిచ్చిరెడ్డి, నేతలు చింకా కోటేశ్వరరావు, బొబ్బా లక్ష్మీనారాయణ, మొద్దుల శ్రీకాంత్, దొడ్డక గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

డాన్‌బాస్కోలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామ పరిధిలోని డాన్‌బోస్కో పాఠశాల స్వర్ణోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఫాదర్ కేఎస్ జోజప్ప తెలిపారు. ఈ నెల 26 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంటు జరుగుతుందని, ఈ టోర్నీలో పాల్గొనదలచిన వారు ఈ నెల 24వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణలో ఆదివారం పోటీల తాలూకూ గోడప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిన్నప్ప, జోసెఫ్, రాణి, రవిబాబు, వేమూరి మైనర్‌బాబు, బొక్కా రవి, బేడినడి, మురళీ, సుధాకర్, సిమ్రాన్, శ్రీలక్ష్మీ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనాగేశ్వరస్వామి కల్యాణోత్సవం

దుగ్గిరాల, సెప్టెంబరు 21: దుగ్గిరాలలోని శివాలయంలో శ్రీగంగాపార్వతీసమేత శ్రీనాగేశ్వరస్వామివారి కల్యాణోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెండోరోజు ఉదయం 6 గంటలకు స్వామివారికి పలు రకాల అభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజ జరిపించారు. సాయంత్రం 7.35ని.లకు ప్రారంభమైన కల్యాణోత్సవాన్ని అత్యంతవైభవంగా నిర్వహించారు. భక్తులు పెదసంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించారు. అర్చకుడు యు గంధర్‌శర్మ, దంపతులచే స్వామివారి కల్యాణం జరిగింది.

413 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, సెప్టెంబరు 21: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన వేలంలో 413 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 13,400 గరిష్ఠ ధర రూ. 14,500 మోడల్‌ధరరూ.13,750 పలికాయి. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 13,400 గరిష్ఠ ధర రూ. 13,275, మోడల్ ధర రూ.13,750 పలికాయి.

నారా లోకేశ్ సహకారంతో వైద్య సేవలు

తాడేపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం గుండిమెడలో మంత్రి నారా లోకేశ్ సహకారంతో ఆదివారం ఎస్ఎంఎస్ అపార్టుమెంట్ వద్ద సంజీవని ఆరోగ్య రథంలో ఉచిత వైద్యసేవలు నిర్వహించారు. డాక్టర్లు సుమారు 90 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రక్త పరీక్షలు, ఈసీజీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ అపార్టుమెంటు వాసులు గుత్తా కిషోర్, తులసిరెడ్డి, కృష్ణకిషోర్, చంద్రశేఖర్, రాము, సరిత, సంధ్యారాణి, సరోజిని, స్వప్న వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



శ్రీరాముని సువర్ణకోదండాన్ని దర్శించుకుంటున్న భక్తులు

శివకేశవ పీఠంలో అయోధ్యరాముని కోదండం దర్శనం

తాడేపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న కల్యాణరామునికి సమర్పించడానికి తీసుకువెళుతున్న సువర్ణకోదండం, సువర్ణ పాదుకలు, సువర్ణ బాలరాముని విగ్రహాలను ఆదివారం తాడేపల్లి నులకపేటలోని శివకేశవ పీఠంలో దర్శనానికి ఉంచారు. వాటిని సిద్ధం చేసి తీసుకువెళుతున్న చల్లా శ్రీనివాసశర్మను పీఠాధిపతి మాతా శివానంద సరస్వతి అభినందించి ఆశీర్వదించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సందర్శనకు విచ్చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



అన్నదానం చేస్తున్న నర్రా బాలకృష్ణ యువసేన సభ్యులు

వృద్ధులకు అన్నదానం

పెదనందిపాడు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండల మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ జన్మదినం సందర్భంగా నర్రా బాలకృష్ణ యువసేన సభ్యులు అడుసుమల్లిలోని శబరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆదివారం అన్నదానం చేశారు. తొలుత మండలంలోని ఆయా మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కూటమి పార్టీల నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి బాలకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాగులపాడు గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాలకృష్ణ జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంచిపెట్టారు.

ఎడతెరిపిలేని వర్షం

పల్లపు ప్రాంతాలు జలమయం



రోడ్లపై పారుతున్న వర్షపు నీరు


పెదనందిపాడు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివారం ఎడతెరిపిలేని వర్షంతో అటు రైతులు, ఇటు ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. వర్షంతో పల్లపు ప్రాంతాలు జలమయం కాగా, ప్రధాన రహదారుల్లో నీరు నిలిచి వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో తాము సాగుచేస్తున్న పంటలు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. నల్లమడ, నక్క వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. లోలెవల్ చప్టాలు పొంగిపొర్లుతున్నాయి. దీంతో వాహనరాకపోకలకు అంతారయం ఏర్పడింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్

అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హేనాప్రియ హెచ్చరించారు. మండలంలో ఆయా గ్రామాలకు వెళ్లే రహదారుల్లో లోలెవల్ చప్టాలు పొంగిపొర్లుతున్నాయని, వాహనదారులు, పాదచారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోలెవల్ చప్టాల వద్ద ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ మధుపవన్ తెలిపారు.

నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు

● విద్యుత్ కాంతుల్లో ఆలయాలు



ఫిరంగిపురం: శ్రీమూలాంకురేశ్వరిదేవి

వట్టిచెరుకూరు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో సోమవారం నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. దసరా వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రం వట్టిచెరుకూరు గ్రామంలోని గంగా భ్రమరాంబిక సమేత బ్రహ్మేశ్వర స్వామి ఆలయం, అనంతవరప్పాడు గ్రామంలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లేశ్వర స్వామి ఆలయం, ముట్లూరులోని మల్లేశ్వర స్వామి ఆలయం, లక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయాల్లో దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో దసరా వేడుకలను నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. 22న బాల త్రిపుర సుందరి, 23న గాయత్రి దేవి, 24న అన్నపూర్ణాదేవి, 25న శ్రీ కాత్యానీ దేవి, 26న మహాలక్ష్మి దేవి, 27న లలిత త్రిపుర సుందరి, 28న మహాచండీ దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గాదేవి, 1న మహిషాసుర మర్దని, 2న రాజ రాజేశ్వరి దేవీ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.



నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మన్నెం రమేశ్‌బాబు, ఆలయ కమిటీ ప్రతినిధులు

● కాకుమాను: కాకుమాను, మండల పరిధిలోని కొండపాటూరు, అప్పాపురం, రేటూరు, బోడిపాలెం, తదితర గ్రామాల్లోని ఆలయాలలో కొలువై ఉన్న అమ్మవారు దేవీ శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం నుంచి వివిధ రూపాలలో భక్తులకు దర్శనం ఇవ్వనునన్నట్లు ఆలయ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. సెప్టెంబరు 29న మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారు సరస్వతి దేవీ రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని, ఇందులో భాగంగా సామూహిక అక్షరాభ్యాసం, కుంకుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

● తుళ్లూరు: మండలంలో అన్నీ దేవాలయాలు దసరా ఉత్సవాల సందర్భంగా విద్యుత్ కాంతులతో ధగధగ మెరిసిపోతున్నాయి. మండల కేంద్రం తుళ్లూరులో బస్టాండ్, గీతా మందిరం సెంటర్‌లలో అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి నవరాత్రుల పూజలు చేస్తున్నారు. గీత మందిరం అమ్మవారి విగ్రహం ముందు గుడి సెట్టింగ్ ఏర్పాటు చేశారు. తొలి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

● ఫిరంగిపురం: ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామంలో కొండపై వేంచేసి ఉన్న శ్రీ మూ లాంకురేశ్వరి దేవాలయంలో సోమవారం నుంచి అ క్టోబరు 2వ తేదీవరకు దసరా శరన్నవరాత్రులు వైభవంగా జరగనున్నాయి. దసరా ఉత్సవాలను వైభవం గా చేసేందుకు ఏర్పాట్లుచేశామని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తుల వేణుగోపాల్‌బాబు తెలిపారు. కొండమెట్లు ఎక్కలేని వారికోసం ఘాట్‌రోడ్డు నిర్మాణం చేశామని, నిత్యం కుంకుమ పూజలు, భక్తులకు ఉత్సవాలు జరిగే రోజుల్లో నిత్యాన్నదానం, విశ్రాంతి భవనం, తాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశామన్నారు.

● మంగళగిరి సిటీ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని ఆలయాలను విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని శ్రీఅఖిలాండేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దసరా మహోత్సవాల కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. మంగళగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ మన్నెం రమేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అక్టోబరు 2న విజయదశమి నాడు అన్న సంతర్పణ జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కాలారి సుబ్బారావు, వసంత దంపతులు తెలియజేశారు. పట్టణంలోని రాజీవ్ గృహకల్ప రోడ్డు వద్ద ఉన్న శ్రీ కాళీమాత ఆలయంలో సోమవారం నుంచి జరుగనున్న దసరా ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ ప్రతినిధి తమ్మిశెట్టి వసంత కుమార్ కోరారు.

● పెదనందిపాడు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం నుంచి ప్రారంభం కానున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవార్లను వివిధ అలంకరణలో తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో బతుకమ్మను ఏర్పాటు చేశారు. పాలపర్రులో కమ్మవారి కల్యాణమండపంలో ప్రత్యేకంగా కనకదుర్గమ్మ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసి వేడుకలకు సిద్ధం చేశారు. దీనిలో భాగంగా ఆలయాలను విద్యుద్దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు.

శ్రీమహంకాళి అమ్మవారి ఆలయంలో...

దుగ్గిరాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో ఒకటిగా వెలుగొందుతున్న దుగ్గిరాల మండలం కేఆర్‌కొండూరులోని శ్రీమహంకాళి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఈ నెల 22నుంచి అక్టోబరు 2వతేదీ వరకూ 11రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. 29న సామూహిక అక్షరాభ్యాసం, 30న సామూహిక కుంకుమార్చన భక్తులు పలు దివ్యాలంకారాల్లో అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు తెలియజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఈవో కోగంటి సునీల్ తెలిపారు.

ఘనంగా గురజాడ జయంతి

ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో



ఐద్వా కార్యాలయంలో గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రమాదేవి తదితరులు



గురజాడ అప్పారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలు సంఘాల నాయకులు

తాడేపల్లి, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి మండలం కొలనుకొండలోని ఐద్వా రాష్ట్ర కార్యాలయంలో గురజాడ అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత గురజాడ చిత్రపటానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ, 115 సంవత్సరాల క్రితమే మహిళలపట్ల గురజాడకున్న దూరదృష్టి అపూర్వమైందని, అన్నరు. కన్యాశుల్కం, పుత్తడిబొమ్మ పూర్ణమ్మ వంటి రచనలు ఈ రోజుకూ సజీవంగా ప్రదర్శింపబడుతున్నాయని, వాటిలో విశ్వమానవ విలువలను ఉన్నాయని పేర్కొన్నారు. గురజాడ దేశభక్తి గీతాలు పిల్లలు విలువలతో ఎదగడానికి తోడ్పతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీదేవి, అమల శ్రీ, శ్రీలత, సుమ, సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి టౌన్‌లో...

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణంలోని కొత్తూరులో ఐద్వా రాష్ట్ర నాయకురాలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజంలో వేళ్లానికుని ఉన్న మూఢనమ్మకాలను పారద్రోలి, నవసమాజానికి బాటలు వేసిన సంఘ సంస్కర్తలలో గురజాడ "అగ్రగణ్యుడని పేర్కొన్నారు. తొలుత గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జా సుబ్బారావు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, టీచర్ లక్ష్మీ, దొంతిరెడ్డి చైతన్యరెడ్డి, కుమారి కేసరి పూజిత, రేఖా కుమారి, సాయిరెడ్డి, గోకుల్‌రెడ్డి, సహస్రరెడ్డి, కుశాల్‌రెడ్డి, బాలబాలికలు పాల్గొన్నారు.

పెదనందిపాడులో...

పెదనందిపాడు, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గురజాడ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రచయితగా, సంఘసంస్కర్తగా గురజాడ విశేష కృషి చేశారని అన్నారు. ఆనాడు మహిళల పట్ల వివక్షతను కన్యాశుల్కం నాటకం ద్వారా ఎత్తిచూపారని, దేశమును ప్రేమించుమన్న వంటి గీతాల రచన ద్వారా ప్రజల్లో దేశభక్తిని, అభ్యుదయ భావాలను రేకెత్తించారన్నారని కొనియాడారు. ఆయన అభ్యుదయ భావాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని వక్తలు అన్నారు. కార్యక్రమంలో దొప్పలపూడి రమేశ్‌బాబు, కొత్త వెంకటశివ, కాపు వెంకటసుబ్బారావు, పి.భువనేశ్వరి, యూటీఎఫ్ నాయకురాలు మహ్మద్ షకీలాబేగం, మర్రి లక్ష్మీ, ముద్దన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



కంతేరు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద భారీగా చేరిన వర్షం నీరు

ఉదయం ఎండ... సాయంత్రం వాన

● ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు

తాడికొండ, సెప్టెంబరు 21(ఆంధ్రజ్యోతి): గత పది రోజుల నుంచి వాతారణంలో మార్పుల కారణంగా ఉదయం పూట తీవ్రంగా ఎండ కాస్తుండగా... సాయంత్రానికి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఉదయం 8 గంటలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటూ మధ్యాహ్నానికి తీవ్ర ఉక్కపోతగా ఉంటోంది. అయితే సాయంత్రం 5 గంటల తరువాత వాతావరణంలో ఒక్కసారిగా మార్పులొస్తూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు వర్షపు నీటితో మునిగిపోతున్నాయి.

ప్రతి రోజూ వర్షం కురుస్తుండటంతో కంతేరు రైల్వే అండర్‌పాస్ కింద వర్షపు నీరు చేరింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

గుంటూరు చానల్ పొడిగింపుపై నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

● సీపీఎం మండల కార్యదర్శి

పెదనందిపాడు,సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10గంటలకు గుంటూరు ఛానెల్ పొడిగింపుపై కార్యాచరణకు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేశ్‌బాబు తెలిపారు. ఈ సమావేశానికి ఆయా పార్టీల నేతలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని తమ అమూల్యమైన సూచనలు సలహాలు అందజేయాలని తెలిపారు.

చిలకా విజయ్‌కు మాతృవియోగం

తుళ్లూరు (రాయపూడి), సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్‌కు మాతృవియోగం కలిగింది. ఆదివారం రాయపూడిలోని స్వగృహంలో విజయ్ తల్లి చిలకా భాగ్యమ్మ (85) తుది శ్వాస విడిచారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, పలువురు నాయకులు విజయ్‌ని పరామర్శించి భాగ్యమ్మకు నివాళి అర్పించారు.



భాగ్యమ్మకు నివాళి అర్పిస్తున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్



వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నాగశిరీష, హెచ్‌ఎం కృష్ణారావు, రాంబాబు తదితరులు

రాష్ట్రస్థాయి పోటీలకు 32మంది ఎంపిక

దుగ్గిరాల, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఎంపికలను మండలంలోని రేవేంద్రపాడు జడ్పీహైస్కూల్‌లో నిర్వహించారు. గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలను ప్రధానోపాధ్యాయుడు బట్టి వెంకటకృష్ణారావు ప్రారంభించారు. బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాలోని సుమారు 15 ఉన్నతపాఠశాలలు, జూనియర్ కళాశాలల నుంచి అండర్-17, అండర్-19 విభాగాల్లో 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. సామ్రాజ్యం, గోవర్ధని, మెల్లెంపూడి రవి, నూతక్కి రవి, అశోక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అండర్-17 విభాగంలో 8మంది బాలురు 8మంది బాలికలు, అండర్-19 విభాగంలో 8మంది బాలికలు 8మంది బాలురు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నాగశిరీష తెలిపారు.

శివాలయం వద్ద భక్తులకు అన్నదానం



భక్తులకు అన్నదానం చేస్తున్న వివిధ సంఘాల ప్రతినిధులు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో ఆదివారం సుమారు మూడు వేల మంది భక్తులకు అన్న సంతర్పణ చేశారు. అమావాస్యను పురస్కరించుకుని శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఈ అన్నదానం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పందేటి సాంబశివరావు, జనసేన నేత తిరుమలశెట్టి కొండలరావు, టీడీపీ నేత మన్నెం శ్రీనివాసరావు, అరుణ, పుప్పాల కోటేశ్వరరావు, కర్నాటి శివసత్యనారాయణ, పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, చాగంటిపాటి దేవవర్ధన్, కగ్గా శ్రీనివాసరావు, పందేటి శ్రీను, కళ్లం శివసాంబిరెడ్డి, ఆలూరి ఉమామహేశ్వరరావు, భోజనపల్లి తాండవ, చీదెళ్ల వాసు, కోదాడ శ్రీనివాసరావు, గండికోట అచ్చయ్య, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రాభివృద్ధికి బీజేపీ విశేష కృషి: చెరుకూరి

కాకుమాను, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): దేశ సమగ్రాభివృద్ధికి బీజేపీ విశేష కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. మండల పరిధిలోని కొండపాటూరులో ఆదివారం బీజేపీ పార్టీ ఆధ్వర్యం లో మోదీ జన్మదిన ఉత్సవాలలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న అభివృద్ధి వల్ల దేశానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు, గౌరవం వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మోర్చా నాయకుడు వైవీ సుబ్బారావు, రామకృష్ణ, యడ్లపాటి శ్రీధర్ శర్మ, వెంకటప్పయ్య, రాంగోపాల్, సజ్జన రావు, యార్లగడ్డ సత్యనారాయణ, పొన్నం చెంచుపున్నారావు, యర్రాకుల దానయ్య, బీమినేని రవి, వెలగా గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.